# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 245 ఆదివారం 17 మార్చి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# మోగిన ఎన్నికల నగారా

## మే 13 వ తేదీనే ఏపీ(అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌తో పాటు), తెలంగాణలో పోలింగ్



- ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు
- లోక్‌సభకు మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు
- తొలి దశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 19న
- రెండో దశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 26న
- మూడో దశ ఎన్నిలక పోలింగ్ మే 7న
- నాలుగో దశ ఎన్నికల పోలింగ్ మే 13న
- ఐదో దశ ఎన్నికల పోలింగ్ మే 20న
- ఆరో దశ ఎన్నికల పోలింగ్ మే 25న
- ఏడో దశ ఎన్నికల పోలింగ్ జూన్ 1న
- జూన్ 4న లోక్‌సభ ఎన్నికలతోపాటే వివిధ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

2



అందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్‌లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. లోక్‌సభతోపాటు నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. షెడ్యూల్ వెల్లడితో దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.సాధారణ ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఒడిశా, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు, కేంద్రపాలిత ప్రాంతమైన జమ్ముకశ్మీర్ అసెంబ్లీకి ఇప్పుడు ఎన్నికలు జరగబోతున్నాయి.

# ఆదాయం పెంచాం

- అస్తవ్యస్తంగా ఉన్న పరిపాలన వ్యవస్థను గాడిలో పెట్టాం
- సచివాలయంలోకి సాధారణ ప్రజలు వచ్చేందుకు స్వేచ్ఛను ఇచ్చాం
- ఈ వంద రోజుల పరిపాలన నాకు సంతృప్తినిచ్చింది
- ఇంకా ఎన్నో సమస్యలు పరిష్కరించాల్సిఉంది
- 8 లక్షల కుటుంబాలు 500 గ్యాస్‌ను వాడుకోగా.. ఇప్పటికే నగదు బదిలీ చేశాం
- పన్ను ఎగవేతదారుల పట్ల కఠినంగా వ్యవహరించి ప్రభుత్వ ఆదాయం పెంచాం
- కవిత అరెస్ట్‌పై కేసీఆర్ ఎందుకు స్పందించలేదు: సీఎం రేవంత్
- ఈ అరెస్ట్ సీరియల్ లాంటిది
- అరెస్ట్‌తో ఈ డ్రామా పతాక స్థాయికి వచ్చింది
- సానుభూతి కోసం బీజేపీ,బీఆర్ఎస్ పాకులాడుతున్నాయి.
- కాంగ్రెస్ పాలన రేపటికి వంద రోజులు కానున్న సందర్భంగా మీడియాతో సీఎం రేవంత్



హైదరాబాద్

మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లి అధికారంలోకి వచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న పరిపాలన వ్యవస్థను గాడిలో పెట్టామని తెలిపారు. కాంగ్రెస్ పాలన రేపటికి వంద రోజులు కానున్న సందర్భంగా సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడారు. 'ఈ వంద రోజుల పరిపాలన నాకు సంతృప్తినిచ్చింది. కానీ ఇంకా ఎన్నో సమస్యలు పరిష్కరించాల్సిఉంది. 8 లక్షల కుటుంబాలు 500 గ్యాస్‌ను వాడుకోగా..ఇప్పటికే నగదు బదిలీ చేశాం. పన్ను ఎగవేతదారుల పట్ల కఠినంగా వ్యవహరించి ప్రభుత్వ ఆదాయం పెంచాం. నిషేదిత ప్రగతి భవన్‌ను ప్రజాభవన్‌గా మార్చాం. సచివాలయంలోకి సాధారణ ప్రజలు వచ్చేందుకు స్వేచ్ఛను ఇచ్చాం. ధర్నా చౌక్‌ను రద్దు చేసిన బీఆర్ఎస్, అదే ధర్నా చౌక్‌లో బీఆర్ఎస్ ధర్నా -మిగతా3లో

National Democratic Alliance

## అవసరమైతే ఎన్డీయే నుంచి బయటకొస్తాం

- ఎన్డీయే కూటమికి మిత్రపక్షం రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ ఝలక్
- తాము కోరుకున్న స్థానాలు ఇవ్వని పక్షంలో ఒంటరి పోరుకైనా సిద్ధమని ప్రకటన
- ఆర్ఎల్‌జేపీకి గట్టిపట్టు ఉన్న ఐదు స్థానాల్లో పోటీ ఎట్టి పరిస్థితుల్లో చేసి తీరతాం
- ఆ సీట్లను వేరేవాళ్లకు కేటాయిస్తే చూస్తూ ఊరుకోం
- నేను కూడా లోక్‌సభ బరిలో ఉంటా అని పశుపతి కుమార్ పరాస్ స్పష్టం

# తెలంగాణలో బీజేపీ గాలి వీస్తోంది



- ప్రజలు ఇప్పటికే తీర్పు ఇచ్చేశారు.. ప్రధాని మోదీ
- 'అబ్ కీ పార్ చార్ సౌ పార్' అని తెలంగాణ నినదిస్తోంది:
- గత పదేళ్ల తెలంగాణ అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కృషి చేసింది
- తెలంగాణ ప్రజల కలలను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ధ్వంసం చేశాయి
- మల్కాజ్‌గిరిలో ప్రజల అద్భుత స్పందన చూశాను
- వేగవంతమైన అభివృద్ధి కూడా తెలంగాణలో తీసుకురావాలి
- కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు తెలంగాణ అభివృద్ధికి అడ్డుగా మారాయి
- బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ అవినీతి పాల్పడింది
- తెలంగాణను గేట్‌వే ఆఫ్ సౌత్ అంటారు

నాగర్‌కర్నూల్

వచ్చే పార్లమెంట్ ఎన్నికల కోసం ఢిల్లీలో ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించకముందే దేశ ప్రజలు తీర్పు ఇచ్చేశారని, మూడోసారి మోదీయే ప్రధాని అని నిర్ణయించారని ప్రధాని అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ బీజేపీ విజయసంకల్ప సభలో మోదీ ప్రసంగించారు. నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు అని మోదీ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. తెలంగాణ ప్రజలు కూడా ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో చార్‌సౌ పార్( నాలుగు వందలు దాటి) అని నినదిస్తున్నారన్నారు. సభలో మోదీ మాట్లాడుతూ ' నిన్న(మార్చ్15) మల్కాజ్‌గిరి రోడ్ షోలో నిన్న జన ప్రవాహాన్ని చూశాను. యువకులు, మహిళలు, వృద్ధులు చాలా మంది రోడ్ల మీద నిల్చొని బీజేపీకి మద్దతు తెలిపారు. మల్కాజ్‌గిరిలో అద్భుతం జరిగింది. అసెంబ్లీ ఎన్నికలపుడు బీఆర్ఎస్ మీద ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో -మిగతా3లో


## లిక్కర్ పాలసీ కేసులో కేజ్రీవాల్‌కు బెయిల్

షరతులతో కూడిన బెయిల్ మంజూరు

రూ.15,000 బెయిల్ బాండ్, రూ.లక్ష పూచీకత్తుపై రూస్ అవెన్యూ కోర్టు బెయిల్

## ఎమ్మెల్సీ కవితకు రిమాండ్.. 7 రోజుల ఈడీ కస్టడీ

- కవిత రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు..
- క్లియర్ కట్‌గా చెప్పేసిన ఈడీ!
- సోమవారం హాజరు కావాలని ఆదేశం
- ఢిల్లీ లిక్కర్ కేసులో అనిల్ ఫోన్లను ఇప్పటికే సీజ్ చేసిన ఈడీ
- ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత కీలక వ్యక్తి
- ఢిల్లీ లిక్కర్ విధానంలో కీలక కుట్రదారు... ప్రధాన లబ్ధిదారు కవితే
- మాగుంట శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆప్ నేతలతో కవిత కుట్రకు పాల్పడ్డారు
- ఆప్ నేతలకు 100 కోట్ల ముడుపులు ఇచ్చారు



ఢిల్లీ

ఢిల్లీ మద్యం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కీలక వ్యక్తి అని రిమాండ్ రిపోర్టులో ఈడీ పేర్కొంది. సౌత్ లాబీ పేరుతో లిక్కర్ కేసులో ఆమె కీలకంగా వ్యవహరించారని అందులో పేర్కొంది. ఆమ్ ఆద్మీ పార్టీకి రూ.100 కోట్లు ఇవ్వడంలో కవితనే కీలక సూత్రధారి అని తెలిపింది. కవితకు బినామీగా రామచంద్రపిళ్లై వ్యవహరించినట్లు పేర్కొంది. కవిత తన వ్యవహారం అంతా రామచంద్రపిళ్లై ద్వారా నడిపినట్లు అందులో వెల్లడించింది. ఎంపీ మాగుంట -మిగతా3లో

# ప్రజాస్వామ్యంలో అతిపెద్ద పండుగ వచ్చేసింది



- ఎన్నికల షెడ్యూల్ పై ప్రధాని మోదీ స్పందన
- నేడు లోక్ సభ, 4 రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటన
- ఎన్నికలకు ఎన్డీయే కూటమి సర్వసన్నద్ధంగా ఉందన్న ప్రధాని మోదీ
- తమ పరిపాలన ఆధారంగా ప్రజల వద్దకు వెళతామని వెల్లడి
- ప్రజలు ఆ దరిద్రగొట్టు పాలన వదిలించుకున్నారు.
- కాంగ్రెస్ నుంచి అవినీతిని వేరుచేయలేము: ప్రధాని మోదీ

# 97 కోట్ల మంది ఓటర్లు


## 85 ఏళ్లు దాటిన వారికి ఓట్ ఫర్ హోమ్

**న్యూఢిల్లీ :** 2024 లోక్‌సభ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. విజ్ఞాన్ భవన్‌లో ఏర్పాటు మీడియా సమావేశంలో ఎన్నికల సంఘం ఎన్నికల తేదీలను ప్రకటించింది. తేదీల ప్రకటనకు ముందే ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆసక్తికర అంశాలను వెల్లడించారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో జరిగే ఎన్నికలపై ప్రపంచ దేశాల దృష్టి ఉంటుందన్నారు. నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం సిద్ధంగా ఉందని చెప్పారు. కమిషన్ బృందం అన్ని రాష్ట్రాల్లో సర్వేలు నిర్వహించి అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై వ్యవస్థను మెరుగుపరిచేందుకు వారి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నామని చెప్పారు.

లోక్‌సభ ఎన్నికల కోసం దేశవ్యాప్తంగా 10.5 లక్షల ఓటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ వివరించారు. 55 లక్షల ఈవీఎంల నుంచి ఓట్లు వేయనున్నారు. దేశంలో దాదాపు 97 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, అందులో 1.82 కోట్ల మంది కొత్త ఓటర్లు తొలిసారిగా ఓటు వేయనున్నారని తెలిపారు. వీరిలో 85 లక్షల మంది మహిళా ఓటర్లు ఉండగా.. మొత్తం ఓటర్లలో 49.7 కోట్ల మంది పురుష ఓటర్లు ఉండగా మహిళా ఓటర్ల సంఖ్య 47.1 కోట్లు. వీరే కాకుండా 100 ఏళ్లు పైబడిన ఓటర్లు 2 లక్షల 18 వేల మంది ఉండగా, 85 ఏళ్లు పైబడిన ఓటర్లు 82 లక్షల మంది ఉన్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ వెల్లడించారు.

**వృద్ధ ఓటర్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

ఈసారి ఓటింగ్‌ను మరింత మెరుగ్గా, సౌకర్యవంతంగా




నిర్వహించేందుకు పలు ఏర్పాట్లు చేసినట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ తెలిపారు. 85 ఏళ్లు పైబడిన ఓటర్లు బూత్‌కు రావాల్సిన అవసరం లేదన్నారు. ఇంటి నుంచే ఓటు వేసే వెసులుబాటు కల్పిస్తామన్నారు. నామినేషన్‌కు ముందు ఓటర్లందరికీ 12–డి ఫారమ్‌లు ముందుగానే పంపిస్తామని చెప్పారు. ఈ ప్రజాస్వామ్య పండుగలో అత్యధికంగా పాల్గొనేలా చేయడమే మా ప్రయత్నం అని అన్నారు. ఎన్నికల్లో దొంగ ఓట్లు వేసే వారిని కఠినంగా శిక్షిస్తాం

**నాలుగు సవాళ్లను ఎదుర్కోవడానికి కమిషన్ సిద్ధం**

దేశవ్యాప్తంగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు ప్రధాన ఎన్నికల సంఘం తెలిపింది. ఎన్నికల సమయంలో హింసను ఎలాగైనా అరికట్టాలన్నారు. కండ బలం, డబ్బు, తప్పుడు సమాచారం, మోడల్ కోడ్ నిబంధనలు అనే నాలుగు రకాల సవాళ్లు మనకున్నాయన్నారు. వీటిని ఎదుర్కొనేందుకు ఏర్పాట్లు చేశారు. ఎన్నికల్లో ధనబలాన్ని నిశితంగా పరిశీలిస్తామని రాజీవ్ కుమార్ తెలిపారు. డ్రోన్ల ద్వారా సరిహద్దు ప్రాంతాలను పర్యవేక్షిస్తారన్నారు.

**17వ లోక్‌సభ పదవీకాలం జూన్ 16 ముగింపు**

17వ లోక్‌సభ పదవీకాలం 16 జూన్ 2014తో ముగియనుంది. అంతకు ముందు కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి. దేశంలో మొత్తం 543 లోక్‌సభ స్థానాలు ఉండగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఏ పార్టీ లేదా కూటమికి మెజారిటీ 272 సీట్లు అవసరం. 2019 లోక్‌సభ ఎన్నికల గురించి మాట్లాడుతూ, ఏప్రిల్ 11 నుంచి మే 19 మధ్య 7 దశల్లో ఓటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మే 23 న ఫలితాలు ప్రకటించనున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు.ఎన్నికల ప్రచారంలో మతపరమైన వ్యాఖ్యలు చేస్తే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికల మార్గదర్శకాలకు సంబంధించిన కాపీని స్టార్ క్యాంపెయినర్లకు అందజేస్తామని సీఈసీ రాజీవ్ కుమార్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన అపోహలను తొలగించేందుకు త్వరలోనే కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో 'ఓబిష్ట్ర లబ ఖీవజీశ్రీతిబిఎ' ఏర్పాటు చేస్తామని సీఈసీ వెల్లడించారు.ఎన్నికల కోసం 2100 మందికి పైగా జనరల్, పోలీసులు, ఇతర పరిశీలకులను మోహరిస్తున్నామని, దురాశ, భయం లేకుండా ఎన్నికల నిర్వహణకు, అందరికీ సమానమైన గౌరవం కల్పించేందుకు కమిషన్‌కు కళ్లు, చెవులుగా నిలుస్తారని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో అతిపెద్ద పండుగ వచ్చేసింది

**కర్ణాటక :** కర్ణాటకలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఆయన మెగా ర్యాలీలో పాల్గొనడానికి కలబురగి జిల్లాకు వెళ్లారు. మోదీకి పార్టీ సీనియర్ నాయకులు ప్రహ్లాద్ జోషి, బీవై విజయేంద్ర తదితరులు స్వాగతం పలికి సన్మానించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీని గెలిపించాలని దక్షిణాది రాష్ట్రమైన కర్ణాటక ఇప్పటికే సంకల్పించిందని మోదీ పేర్కొన్నారు. ప్రజల ముఖాల్లో కనిపిస్తున్న ఉత్సాహం బీజేపీ రికార్డు స్థాయిలో సీట్లు గెలుచుకుంటుందని చెబుతోంది. ఈ సారి 400 సీట్లను తప్పకుండా గెలుస్తామని మోదీ మరోసారి పేర్కొన్నారు.

సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై మోదీ విమర్శలు కురిపిస్తూ.. కర్ణాటకలో శాంతిభద్రతల పరిస్థితి మరింత దిగజారిందన్నారు. రాష్ట్రంలో సంఘ వ్యతిరేకులకు రక్షణ కల్పిస్తున్నారు. కాంగ్రెస్‌పై మీ అందరికీ ఉన్న కోపాన్ని నేను అర్థం చేసుకోగలను. అలాంటి పార్టీ వారు ఎన్ని బట్టలు మార్చుకున్నా తమ కార్యకలాపాలు మారవు. బొగ్గు నల్లదనాన్ని తొలగించవచ్చు కానీ అవినీతిని కాంగ్రెస్ నుంచి వేరు చేయలేమని అన్నారు.

కేంద్ర ఎన్నికల సంఘం నేడు లోక్ సభ, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, వివిధ రాష్ట్రాల్లో 26 ఉప ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించింది. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రజాస్వామ్యంలో అతి పెద్ద పండుగ వచ్చేసిందని పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికలు–2024 తేదీలను ఈసీ ప్రకటించిందని తెలిపారు. బీజేపీ–ఎన్డీయే కూటమి ఎన్నికలకు సర్వసన్నద్ధంగా ఉందని మోదీ సమరశంఖం పూరించారు. తాము అందించిన సుపరిపాలన, వివిధ రంగాలకు తాము అందించిన సేవల ఆధారంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడుగుతామని వివరించారు.

**ప్రజలు ఆ దరిద్రగొట్టు పాలన వదిలించుకున్నారు.**

పదేళ్ల కిందట, మేం ప్రభుత్వం ఏర్పాటు చేయకముందు... ఇండియా కూటమి చేతిలో తాము మోసపోయామని



భావించిన ప్రజలు, ఆ కూటమి దరిద్రగొట్టు పాలనకు చరమగీతం పాడారు. ఫలానా రంగంలో స్కాం జరగలేదు అనకుండా, ప్రతి ఒక్క రంగంలోనూ కుంభకోణాలకు పాల్పడ్డారు. తమ అనారోగ్యకర ప్రభుత్వ విధానాలతో దేశాన్ని భ్రష్టు పట్టించారు. దాంతో అంతర్జాతీయ సమాజం కూడా భారత్ ను దూరంగా ఉంచింది. ఆ తర్వాత ఏం జరిగిందో మీకు తెలుసు. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రావడం, దేశం అద్భుతమైన మలుపు తీసుకుంది.

**చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వం ఏం చేయగలదో నిరూపించాం**

140 కోట్ల మంది ప్రజలతో పరిపుష్టమైన దేశం అభివృద్ధి పరంగా కొత్త రికార్డులు సృష్టిస్తోంది. మనం ప్రపంచంలోనే ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాం. కోట్లాది మంది ప్రజలు దారిద్ర్యం నుంచి విముక్తి పొందారు. మా పథకాలు దేశంలోని అన్ని ప్రాంతాలకు అందుతున్నాయి. అన్ని వర్గాలను సంతృప్తి పరచడం గొప్ప ఫలితాలను ఇచ్చింది. చిత్తశుద్ధి, నిబద్ధత, చెప్పింది చేసే సామర్థ్యం ఉన్న ఓ ప్రభుత్వం ఏమి చేయగలదో భారతదేశ ప్రజలు కళ్లారా చూశారు. అందుకే ప్రజలు మా నుంచి ఇంకా ఆశిస్తున్నారు. ఈ కారణంగానే దేశంలోని మూలమూలలా అన్ని వర్గాల ప్రజలు అబ్ కీ బార్... 400 పార్ (ఈసారి 400 సీట్లు) అని ముక్తకంఠంతో నినదిస్తున్నారు.

**వీళ్లింకా మారలేదు**

మన ప్రతిపక్షం ఇప్పటికీ అరాచకత్వాన్నే నమ్ముకుంది. వాళ్ల దగ్గర పోరాడేందుకు తగిన అంశాలే లేవు. వారు చేయగలిగిందల్లా... మనల్ని తిట్టడం, ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం. వారి కుటుంబ రాజకీయాలు, సమాజాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారి అవినీతి చిట్టా కూడా ఘనంగానే ఉంది. అలాంటి నాయకత్వాన్ని ప్రజలు కోరుకోవడం లేదు. మేం ఈ ఎన్నికల్లో గెలిచి మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేశాక చేయాల్సిన పని చాలా ఉంది. ఈ పదేళ్ల కాలం అంతా గతంలో 70 ఏళ్లు పాలించిన వారి డొల్లలను పూడ్చడానికే సరిపోయింది. ముఖ్యంగా, భారత్ ఆత్మ నిర్భరత సాధిస్తుందన్న ఆత్మవిశ్వాసాన్ని ప్రజల్లో నెలకొల్పాల్సిన అవసరం ఉంది. ఈ స్ఫూర్తి ఆధారంగానే అభివృద్ధి చేస్తాం.

మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యం

దారిద్ర్యం, అవినీతిపై పోరాటాన్ని మరింత వేగవంతం చేస్తాం. సామాజిక న్యాయానికి మరింత ప్రాముఖ్యతనిస్తాం. ఇక మా లక్ష్యం భారత్ ను ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలపడమే. యువత కలలను సాకారం చేసేందుకు మరింతగా పాటుపడతాం. మరో వెయ్యేళ్ల పాటు భారత్ ఘనంగా వెలిగిపోతుందన్న దివ్యమైన దృశ్యాన్ని నేను స్పష్టంగా చూడగలుగుతున్నాను. రానున్న ఐదేళ్లలో ఈ దిశగా సమష్టి కృషితో భారతదేశ సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన రోడ్ మ్యాప్ ను రూపొందించడం మా ముందున్న కర్తవ్యం. ప్రజల ఆశీస్సులే నాకు బలం. ముఖ్యంగా పేదలు, రైతులు, యువత, నారీ శక్తి అందించే దీవెనల ద్వారా నాకు శక్తి లభిస్తుంది. నేను కూడా మోదీ కుటుంబ సభ్యుడ్నే అని ప్రజలు చెబుతుంటే నాలో ఆనందం తాండవిస్తుంది. అంతేకాదు, వికసిత భారత్ ను నిర్మించడానికి మరింత గట్టిగా కృషి చేసేలా నాకు ఉత్సాహాన్ని అందిస్తుంది. మనం అనుకున్నది సాధించే శకం ఇది... మనందరం కలిసికట్టుగా లక్ష్యాన్ని అందుకుందాం" అని పిలుపునిచ్చారు.

## అవసరమైతే ఎన్డీయే నుంచి బయటకొస్తాం'

బీహార్‌లో ఎన్డీయే కూటమికి మిత్రపక్షం రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ (ఆర్ఎల్‌జేపీ) ఝలక్ ఇచ్చింది. తాము కోరుకున్న స్థానాలు ఇవ్వని పక్షంలో ఒంటరి పోరుకైనా సిద్ధమని ప్రకటించింది. ఈ మేరకు ప్రస్తుతం కేంద్ర కేబినెట్‌లో ఉన్న మంత్రి పశు పతి కుమార్ పరాస్ స్వయంగా ప్రకటించారు. రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ(ఆర్ఎల్‌జేపీ)కి గట్టిపట్టు ఉన్న ఐదు స్థానాల్లో పోటీ ఎట్టి పరిస్థితుల్లో చేసి తీరతాం. ఆ సీట్లను వేరేవాళ్లకు కేటాయిస్తే చూస్తూ ఊరుకోం. నేను కూడా లోక్‌సభ బరిలో ఉంటా అని పశుపతి కుమార్ పరాస్ స్పష్టం చేశారు. కూటమి ధర్మాన్ని గనుక విస్మరిస్తే.. ఏ నిర్ణయం తీసుకోవటానికైనా వెనకాడబోమని ఎన్డీయేను హెచ్చరించారాయన. కూటమిలో భాగంగా చిరాగ్ పాశ్వన్ లోక్‌జనశక్తి పార్టీ(రాం విలాస్)కి బీజేపీ ఐదు సీట్లను కేటాయించింది. అందులో.. ఆర్ఎల్‌జేపీ చీఫ్ పశుపతి ప్రాతినిధ్యం వహిస్తున్న హాజీపూర్ స్థానం కూడా ఉంది. ఈ నేపథ్యంలో కూటమిలో తమకు ప్రాధాన్యం ఇవ్వటం లేదని ఆర్ఎల్‌జేపీ భావిస్తోంది. ఈ క్రమంలో 'కూటమి నుంచి వెళ్లిపోవడానికి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉన్నాయి' అంటూ పశుపతి వ్యాఖ్యానించడం గమనార్హం. 'మేము ఎన్డీయేలో భాగం. మేము నిజాయితీగా కూటమిలో ఉన్నాం. ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా అంటే మాకు గౌరవం ఉంది. మా పార్టీకి బీజేపీ నుంచి ప్రాధాన్యత లభించటం లేదని వార్తలు వస్తున్నాయి. మా పార్టీ కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బీజేపీ చివరి జాబితా వెల్లడించే వరకు మేము వేచిచూస్తాం. ఆ తర్వాత మేము ఇక ఎవరికి గౌరవం ఇవ్వాల్సి అవసరం లేదు. మా స్వేచ్ఛానుసారం కూటమి నుంచి బయటకు వచ్చేస్తాం. మమ్మల్ని ఎవరూ అడ్డుకోలేరు' అని పశుపతి పేర్కొన్నారు.

## లిక్కర్ పాలసీ కేసులో కేజ్రీవాల్‌కు బెయిల్



ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించి ఢిల్లీ సీఎం 'అరవింద్ కేజ్రీవాల్'కు రూ.15,000 బెయిల్ బాండ్, రూ.లక్ష పూచీకత్తుపై ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు శనివారం బెయిల్ మంజూరు చేసింది. ఈడీ ఎనిమిది సార్లు సమన్లు జారీ చేసినప్పటికీ విచారణకు హాజరు కాకపోవడంతో.. దర్యాప్తు సంస్థ ఢిల్లీ కోర్టు మెట్లెక్కింది. కోర్టుకు హాజరైన సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. న్యాయస్థానం తనకు బెయిల్ మంజూరు చేసిన తరువాత న్యాయమూర్తి అనుమతితో కోర్టు నుంచి కేజ్రీవాల్ వెళ్లిపోయారు. ఢిల్లీ ఇప్పుడు రద్దు చేసిన ఎక్సైజ్ పాలసీకి సంబంధించి మనీలాండరింగ్ కేసులో ఆప్ అగ్రనేతలు.. ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్‌లను ఈడీ అరెస్టు చేసింది. ఈడీ చార్జ్ షీట్లలో కేజ్రీవాల్ పేరు పలుమార్లు చోటు చేసుకుంది. ఎక్సైజ్ పాలసీ ముసాయిదా రూపకల్పన సమయంలో ఈ కేసులో నిందితులు ముఖ్యమంత్రితో టచ్‌లో ఉన్నారని ఏజెన్సీ తెలిపింది.

## కొలిక్కిరాని ఇండియా కూటమి సీట్ల కేటాయింపు!




త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ పడేందుకు అన్ని పార్టీలు రంగంలోకి దిగాయి. అయితే జార?ండ్‌లో ఎన్డీఏ కూటమి సీట్ల కేటాయింపు ఇంకా ఒక కొలిక్కిరాలేదు. ప్రతిపక్ష పార్టీ బీజేపీ తమ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. దాని మిత్రపక్షాలు కూడా ఎన్నికలకు సన్నాహాలు ప్రారంభించాయి. అయితే ఇండియా కూటమిలో సీట్ల కేటాయింపు సమస్య ఇంకా కొలిక్కి రాలేదు. రెండు సీట్ల విషయంలో చిక్కుముడి పడిందని సమాచారం. సీట్ల కేటాయింపు విషయంలో ఆర్జేడీ ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. పాలము సీటు ఆర్జేడీకి ఖరారుకాగా, చత్రా సీటు కోసం ఆర్జేడీ కూడా పట్టుపడుతోంది. మంత్రి సత్యానంద్ భోక్తా ఈ స్థానం నుంచి తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని భావిస్తున్నారు. అయితే కాంగ్రెస్ ఈ సీటును వదులుకునేందుకు సిద్ధంగా లేదు. ఆర్జేడీ సీట్ల కేటాయింపులో ఆ పార్టీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అయితే ఆయన బీహార్ సమీకరణల్లో బిజీగా ఉన్నారని సమాచారం. ఈ నేపథ్యంలో జార?ండ్‌లో సీట్ల పంపకంలో గందరగోళం కొనసాగుతోంది. లోహర్దగా సీటు కోసం అటు జేఎంఎం, ఇటు కాంగ్రెస్ పోటీ పడుతున్నాయి. జేఎంఎం నుంచి చమ్రా లిండా ఈ సీటు కోసం ఒత్తిడి చేస్తున్నారు. మరోవైపు హజారీబాగ్ స్థానంలో కాంగ్రెస్‌కు బలమైన అభ్యర్థి ఎవరూ దొరకలేదు.

# మోగిన ఎన్నికల నగారా

**ఢిల్లీ :** దేశవ్యాప్తంగా ఎన్నికల నగారా మోగింది. నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలతో పాటు లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం శనివారం ప్రకటించింది. ఢిల్లీలో విజ్ఞాన్‌భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ మేరకు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించారు. జూన్ 16తో ప్రస్తుత లోక్‌సభ కాలపరిమితి ముగుస్తుందని, ఆలోపు సార్వత్రిక ఎన్నికలకు ఈసీ సమగ్రమైన ఏర్పాట్లు చేసిందన్నారాయన.

దేశవ్యాప్తంగా ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ జరగనుందని సీఈసీ ప్రకటించారు. ఏప్రిల్ 19న తొలి దశ పోలింగ్ ఉంటుందని తెలిపారు. ఏప్రిల్ 26న రెండో దశ, మూడో దశలో మే7వ తేదీన, మే 13న నాలుగో దశలో, మే 20వ తేదీన ఐదో దశ పోలింగ్, మే 25న ఆరో దశ, జూన్1న ఏడో దశ పోలింగ్ ఉంటుందని సీఈసీ తెలిపారు. నేటి నుంచి జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉండనుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల అసెంబ్లీలకు సైతం ఎన్నికల తేదీలను రాజీవ్ కుమార్ ప్రకటించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నేపథ్యంలో.. తక్షణమే ఎన్నికల కోడ్ దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తుందని సీఈసీ రాజీవ్ కుమార్ తెలిపారు. అలాగే దేశవ్యాప్తంగా 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు కూడా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈసీ షెడ్యూల్ ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో లోక్‌సభకు నాలుగో దశలో .. మే 13 వ తేదీనే ఏపీ(అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌తో పాటు), తెలంగాణలో పోలింగ్ జరగనుంది. అలాగే.. కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక కూడా ఇదే తేదీన జరగనుంది. జూన్ 4వ తేదీన ఫలితాలు వెల్లడికానున్నాయి.

**పలుదఫాల సమీక్షల తర్వాతే..**

ఏడాదిన్నర కాలంగా ఎన్నికల కమిషన్ పలు అసెంబ్లీ ఎన్నికలను సమర్థంగా ఎలాంటి హింసాత్మక ఘటనలు లేకుండా నిర్వహించగలిగింది. కోర్టు కేసుల సంఖ్య కూడా తగ్గింది. జప్తులు పెరిగాయి. నకిలీ వార్తలపై చర్యలు తీసుకోవడం ఎక్కువైంది. గతంలో కంటే ఎన్నికల వ్యవస్థలు మరింత మెరుగుపరిచేందుకు అనేక చర్యలు తీసుకున్నాం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులతో సన్నాహక సమావేశాలు నిర్వహించాం. దేశవ్యాప్తంగా పర్యటించి ఎస్పీలు, కలెక్టర్లతో చర్చించాం. శాంతి భద్రతలు, బలగాల మోహరింపుపై సమగ్రమైన చర్చలు జరిపాం. కశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. పరిస్థితులన్నీ పరిగణలోకి తీసుకుని ఎన్నికల తేదీలు నిర్ణయించాం అని సీఈసీ రాజీవ్ కుమార్ వెల్లడించారు.

**ఏ ఓటర్లు ఎంతమందంటే..**

2024ను ప్రపంచ ఎన్నికల సంవత్సరంగా చెప్పుకోవచ్చు. స్వచ్ఛమైన ప్రజాస్వామ్యం నెలకొన్న భారతదేశం ఎలా ఓటు చేస్తుందన్నది ప్రపంచం గమనిస్తోంది. ఈ సార్వత్రిక ఎన్నికల కోసం.. దేశవ్యాప్తంగా మొత్తం 97 కోట్ల మంది రిజిస్టర్డ్ ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోబోతున్నారు. 49.7 పురుష ఓటర్లు.. 47. 1 కోట్లు మహిళా ఓటర్లు ఉన్నారు. కోటి మంది 82 లక్షల కొత్త ఓటర్లు ఉన్నారు. మహిళా ఓటర్ల సంఖ్య నెమ్మదిగా పెరుగుతోంది(1.89 శాతం పెరిగింది). 12 రాష్ట్రాల్లో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. 85 ఏళ్లు దాటిన ఓటర్లు 85 లక్షల మంది ఉన్నారు. 88 లక్షల 40 వేల మంది దివ్యాంగ ఓటర్లు ఉన్నారు. యువ ఓటర్లలో మహిళా ఓటర్లే ఎక్కువ. 48 వేల మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. వందేళ్లు దాటిన ఓటర్లు 2 లక్షల 18 వేల మంది ఉన్నారు. 18–19 మధ్య ఓటర్లు 21 లక్షల మంది ఉన్నారు. 85 ఏళ్లు దాటిన వాళ్లకు, దివ్యాంగులకు ఓట్ ఫ్రమ్ హోం సౌకర్యం కల్పిస్తున్నాం. ఏప్రిల్ 1వ తేదీ వరకు ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు అవకాశం కల్పిస్తున్నాం.

**యువ ఓటర్లే ఈసీకి అంబాసిడర్లు**

ఎన్నికల నిర్వహణ కోసం.. దేశవ్యాప్తంగా 10 లక్షల 50 వేల పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నాం. పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణకు డ్రోన్‌లకు వినియోగిస్తున్నాం. 55 లక్షల ఈవీఎంలను సిద్ధం చేశాం. విధుల్లో 1.25 కోట్ల మంది సిబ్బంది పాల్గొనబోతున్నారు. వలంటీర్లు, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎన్నికల విధుల్లో ఉండకూడదు. ఈసారి ఎన్నికల్లో యువ ఓటర్లే(యువ ఓటర్లు 1.8 కోట్లు) తమకు బ్రాండ్ అంబాసిడర్లని సీఈసీ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ అనేది ప్రతిసారీ మాకు పరీక్షే ఎన్నికల నిర్వహణ అనే పరీక్షలో విజయం సాధించాలనేదే లక్ష్యం. ప్రతి అంచెలోనూ మాకు సంపూర్ణ విశ్వాసం ఉంది. ఎలాంటి లోపం లేకుండా ఎన్నికలు జరపాలనేదే ఈసీ ప్రయత్నమని.. దేశ పౌరులంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారాయన.




**సోషల్ మీడియా పోస్టులు.. ప్రత్యేక అధికారుల నియామకం**

ఈ మధ్య జరిగిన ఎన్నికల్లో రూ. 3,400 కోట్లు సీజ్ చేశాం. ఎన్నికల సందర్భగా కానుకలివ్వడం.. ప్రలోభాలకు గురి చేసేవారిపై ప్రత్యేక నిఘా ఉంటుంది. ఈడీ సహకారంతో అన్ని రాష్ట్రాల్లో నిఘా పెంచుతాం. బ్యాంక్ ఖాతాలు, లావాదేవీలపై ప్రత్యేక మానిటరింగ్ ఉంటుంది. సూర్యాస్తమయం తర్వాత బ్యాంక్ క్యాష్ వాహనాలకు సైతం అనుమతి ఉండదు. సోషల్ మీడియాలో పోస్టుల నియంత్రణకు ప్రత్యేక అధికారుల్ని నియమిస్తున్నాం. ప్రచారాల్లో ఎట్టి పరిస్థితుల్లో చిన్న పిల్లలు ఉండకూడదు. ఫేక్‌న్యూస్ కోసం ఫ్యాక్ట్ చెక్ సౌకర్యం కల్పిస్తాం. కులం, మతం పేరుతో ఓట్లు అడగొద్దు. కులాన్ని, మతాన్ని రెచ్చగొట్టేలా స్పీచ్‌లు ఇవ్వొద్దు. హింసకు పాల్పడితే నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అవుతుంది. స్టార్ క్యాంపెయినర్లకు గైడ్‌లైన్స్ ఇస్తాం. పార్టీల మిస్‌లీడ్ ప్రచారాలను ఒప్పుకోం. రెండోసారి ఓటేయడానికి వస్తే కేసు నమోదు చేస్తాం. ప్రతి జిల్లాలో కంట్రోల్ యూనిట్ ఏర్పాటు చేస్తాం. ఈసీకి వచ్చే ఫిర్యాదులపై వేగంగా విచారణ చేస్తాం. దర్యాప్తు స్వచ్ఛందంగా చేస్తాం అని సీఈసీ తెలిపారు.

# తెలంగాణలో బీజేపీ గాలి వీస్తోంది

-మొదటి పేజి తరువాయి

చూశాను. మోదీని మూడోసారి ప్రధాని చేయడానికి ఇప్పుడు అంతే ఉత్సాహంతో వేచి చూస్తున్నారు.
గత పదేళ్లలో కేంద్ర పథాకాలు తెలంగాణ ప్రజలకు చేరకుండా అవినీతి, అబద్ధాల కాంగ్రెస్, బీఆర్ఎస్ అడ్డుకున్నాయి. ఎన్నికల్లో గతంలో కాంగ్రెస్ అంబేద్కర్‌ను ఓడించింది. గిరిజన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఓడించాలని చూశారు. కాంగ్రెస్ తెలంగాణలో ఎస్సీ వర్గానికి చెందిన ప్రస్తుత డిప్యూటీ సీఎంను కూడా ఇప్పుడు అవమానిస్తోంది. కాంగ్రెస్ నేతలు పైన కూర్చుంటారు. ఎస్సీ వర్గానికి చెందిన డిప్యూటీ సీఎంను కింద కూర్చోబెడతారు. బీఆర్ఎస్ కూడా కాంగ్రెస్ బాటలో వెళ్లే పార్టీనే.
తెలంగాణను గేట్ వే ఆఫ్ సౌత్ అని పిలుస్తారు. గత పదేళ్లలో తెలంగాణ అభివృద్ధి మోదీ ప్రభుత్వ ప్రాధాన్యతగా ఉంది. కానీ పదేళ్లలో తెలంగాణ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య నలిగిపోయింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి తెలంగాణ ప్రజల కలలను చిన్నాభిన్నం చేశారు. ఇక్కడి నుంచి బీజేపీ ఎంపీలు గెలిస్తే రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఆటలు సాగవు. ఇందుకే ఇక్కడ బీజేపీ ఎంపీలు గెలవాల్సి ఉంది. తెలంగాణ నుంచి ఎక్కువ మంది ఎంపీలుంటే నేను మీకు చాలా సేవ చేయడానికి వీలవుతుంది. ఎక్కువ మంది ఎంపీలు గెలిస్తే మీ ఆకాంక్ష ఢిల్లీలో నాకు తెలుస్తుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ఓట్లు రెండింతలు చేశారు. ఈసారి బీజేపీకి రెండంకెల ఎంపీ సీట్లివ్వండి. నా ప్రసంగాలు ఎక్స్(ట్విటర్)లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సాయంతో తెలుగులో వినండి.
కేసీఆర్ రాజ్యాంగాన్ని మార్చాలంటున్నాడు. అంబేద్కర్‌ను అవమానిస్తున్నాడు. దళితబంధుతో కేసీఆర్ దళితులను మోసం చేశాడు. బీఆర్ఎస్ దళితున్ని సీఎం చేస్తానని చేయలేదు. కుటుంబ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ స్కాముల్లో భాగస్వాములు, కాంగ్రెస్ 2జీ కుంభకోణం చేస్తే బీఆర్ఎస్ నీటి పారుదల ప్రాజెక్టులో అవినీతి చేసింది. రాష్ట్రం బయటికి వెళ్లి అవినీతి పార్టీలతో కలిసి అవినీతి చేశారు. ఈ నిజాలు



రోజు మన ముందు బయటపడుతూనే ఉన్నాయి.
మోదీ మీ దగ్గర ఓటు తీసుకుని కుటుంబ సభ్యులకు కుర్చీ ఇవ్వడు. వారి బ్యాంకు బ్యాలెన్సులు పెంచడు. 140 కోట్ల మంది మోదీ కుటుంబ సభ్యులే. మోదీ కుర్చీలో కూర్చొని సుఖ పడడు. చాలా కాలం సీఎంగా, ఇప్పుడు పీఎంగా నాకు సేవ చేసే అవకాశమిచ్చారు. ఇన్నేళ్లలో ఒక్కరోజు కూడా నేను నా కోసం వాడుకోలేదు.
నేను ఏమైనా చేశానంటే, రాత్రి పగలు కష్టపడ్డానంటే 140 కోట్ల మంది ప్రజల కోసమే. ఇందుకే మోదీ గ్యారెంటీ అంటే గ్యారెంటీ పూర్తి చేసే గ్యారెంటీ. ఆర్టికల్ 370 రద్దు చేస్తామంటే చేశాం. రాముడు సొంతింటికి వస్తాడని చెప్పాం. వచ్చాడు. దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో అగ్రభాగంలో నిలిపాం. ఇది మోదీ గ్యారెంటీ . తెలంగాణలో పేదల కోసం ఒక కోటి బ్యాంకు ఖాతాలు తెరిచాం. తెలంగాణలో 1 కోటి 50 లక్షల మందికి బీమా చేశాం. తెలంగాణలో 67 లక్షల కంటే చిన్న వ్యాపారులకు ముద్ర రుణాలు వచ్చాయి. 80 లక్షల కంటే ఎక్కువ మందికి ఆయుష్మాన్ భారత్? లబ్ధి చేకూరింది.
కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని.. విమర్శించారు. తెలంగాణ అభివృద్ధిని రెండూ పార్టీలు అడ్డుకుంటున్నాయన్నారు. గత 10ఏళ్లలో ఎన్డీయే ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం కృషిచేసిందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ తో తెలంగాణకు ఒరిగేది ఏం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని.. రెండు పార్టీల తెలంగాణ ఆశయాలను నాశనం చేశాయంటూ పేర్కొన్నారు.దేశ ప్రజల గుండెల్లో బీజేపీ ఉందని, ఈ సారి తమకు 400 సీట్లు రాబోతున్నాయని మోదీ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు తనను మళ్లీ ప్రధానిగా చూడాలనుకుంటున్నారని.. ఈ సారి తెలంగాణ నుంచి అత్యధికంగా సీట్లను గెలిపించాలని కోరారు. తమ పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి జరిగిందని.. కానీ కాంగ్రెస్ పాలనలో దోచుకోవడమే సరిపోయిందని తెలిపారు. మోదీ కుటుంబం అంటే 140 కోట్ల భారతీయులు అని.. మోదీ గ్యారెంటీ అంటే అన్ని గ్యారెంటీల అమలు అంటూ ప్రధాని పేర్కొన్నారు.గతంలో కాంగ్రెస్ పాలనలో పేదరిక నిర్మూలన జరగలేదని.. తమ హాయంలో కోట్లాది మంది పేదరికం నుంచి బయటపడ్డారంటూ మోదీ పేర్కొన్నారు. 70ఏళ్ల కాంగ్రెస్ పాలనలో దేశం అభివృద్ధి చెందనలేదని.. తాము ఏంటో గత పదేళ్లలోనే చూపించామని పేర్కొన్నారు. తెలంగాణలో 67 లక్షల మందికి ముద్ర లోన్లు ఇచ్చామని మోదీ పేర్కొన్నారు.తెలంగాణలో 17కు 17 లోక్ సభ స్థానాలను గెలిపించాలని.. తెలంగాణలోనూ కమలం వికసించాలని మోదీ కోరారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామని.. మోదీ పేర్కొన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఆశీర్వదించాలని మోదీ కోరారు. కుటుంబ పార్టీలు దోచుకున్నాయని.. అవినీతి చేసిన వారిని వదిలిపెట్టమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు నేను మాటిస్తున్నాను. ఒక్క అవినీతి పరున్ని వదలను. అవినీతిపై పోరాడేందుకు నాకు ఆశీర్వాదం ఇవ్వండి. నాగర్‌కర్నూల్, సికింద్రాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గాల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థులను గెలిపించండి' అని మోదీ విజ్ఞప్తి చేశారు. ఈ సభలో కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ చీఫ్ కిషన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్, నల్గొండ, సికింద్రాబాద్, మహబూబ్‌నగర్ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు రిమాండ్..

# 7 రోజుల ఈడీ కస్టడీ

-మొదటి పేజి తరువాయి

శ్రీనివాస్ రెడ్డి ద్వారా కవిత ఢిల్లీకి రూ.30 కోట్లు తరలించారని పేర్కొంది. రూ.30 కోట్లను అభిషేక్ బోయినపల్లి ఢిల్లీకి తీసుకువెళ్లినట్లు పేర్కొంది.
ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. 7 రోజుల కస్టడీకి రౌస్ అవెన్యూ కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. ఈడీ ఇక రంగంలోకి దిగనుంది. కవిత కస్టడీకి సంబంధించి సంచలన విషయాలను ఈడీ రిలీజ్ చేసింది. ఢిల్లీ లిక్కర్ కేసులో కవితనే కీలక వ్యక్తి.. ఈమె కుట్రదారు, లబ్ధిదారు అని ఈడీ తేల్చి చెప్పేసింది. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, మనీష్ సిసోడియాతో ఒప్పందం కుదుర్చుకున్నారని ఈడీ స్పష్టం చేసింది. ఈ రెండు విషయాలే కాదు.. కస్టడీ రిపోర్టులో సంచలన విషయాలే ఉన్నాయి. ఆ విషయాలన్నీ 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ఎక్స్‌క్లూజివ్‌గా సంపాదించింది. ఇక ఆలస్యమెందుకు చూసేయండి..

### కస్టడీ రిపోర్టులో ఏముంది..?

'ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ప్రధాన సూత్రధారుల్లో కవిత ఒకరు. స్కామ్‌లో కవిత కుట్రదారు, లబ్ధిదారు. శరత్‌రెడ్డి, మాగుంట రాఘవరెడ్డి, మాగుంటతో కలిసి ఆప్ నేతలకు రూ. 100 కోట్లు లంచం ఇచ్చారు. మార్జిన్ మనీని 12శాతానికి పెంచి.. అందులో సగం ముడుపుల రూపంలో చెల్లించారు. లిక్కర్ కేసు జాప్యం చేయడానికి తప్పుడు కేసులు దాఖలు చేశారు. సమ్మన్లు జారీచేసిన తర్వాత 4 ఫోన్ల డేటాను ఫార్మాట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కవితనే కీలక వ్యక్తి. కేజ్రీవాల్, మనీష్ సిసోడియాతో ఒప్పందం కుదుర్చుకున్నారు. నిబంధనలు తనకు అనుకూలంగా ఉండేలా చూసుకోగలిగారు. అరుణ్ పిళ్లైని డమ్మీగా పెట్టి ఇండోస్పిరిట్ కంపెనీలో కవిత వాటా పొందారు. ఢిల్లీ లిక్కర్ బిజినెస్ కోసం కవిత తనను సంప్రదించారని.. కేజ్రీవాల్ తనతో చెప్పినట్లు మాగుంట స్టేట్‌మెంట్ ఇచ్చారు' అని కస్టడీ రిపోర్టులో ఈడీ పేర్కొంది.



ఢిల్లీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు పేర్కొంది. అరుణ్ పిళ్ళైని డమ్మీగా పెట్టి ఇండోస్పిరిట్ కంపెనీలో కవిత వాటాలను పొందినట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. ఇతరులతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ నేతలకు రూ.100 కోట్ల లంచం ఇచ్చినట్లు తెలిపింది. కవిత తన మొబైల్ ఫోన్లోని ఆధారాలను తొలగించినట్లు అందులో పేర్కొంది. సౌత్ గ్రూప్‌లోని శరత్ చంద్రారెడ్డి, మాగుంట శ్రీనివాస్ రెడ్డి, మాగుంట రాఘవలతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ నేతలతో కవిత కుట్రలు పన్నినట్లు అందులో పేర్కొంది.

### కోట్లు సంగతి ఇదీ..!

'కవిత టీం లిక్కర్ బిజినెస్‌లో ప్రవేశించేందుకు చూస్తున్నందున ఆమెతో కలిసి ముందుకు వెళ్లాలని కేజ్రీవాల్ సూచించినట్లు.. మాగుంట చెప్పారు. హైదరాబాద్‌లో కవితతో భేటీలో ఆప్ నేతలకు రూ.100 కోట్లు ఇవ్వాలి.. వెంటనే రూ.50 కోట్లు ఇవ్వాలని కవిత చెప్పారని మాగుంట స్టేట్‌మెంట్‌లో చెప్పారు. కవిత సూచనతో రూ.25 కోట్లు రాఘవకు ఇచ్చినట్టు మాగుంట స్టేట్‌మెంట్‌లో క్లియర్ కట్‌గా చెప్పారు. రూ.25 కోట్లను అభిషేక్ బోయినపల్లి చెప్పిన అడ్రస్‌లో ఇచ్చినట్టు మాగుంట రాఘవ కూడా స్టేట్‌మెంట్ ఇచ్చారు. కవితను పిలిచి ప్రశ్నించినప్పుడు ఇండో స్పిరిట్‌లో వాటా గురించి ప్రశ్నిస్తే ఖండించారు.. కానీ మాగుంట రాఘవ, బుచ్చిబాబుల మధ్య వాట్సాప్ చాట్‌లో కవిత కు 33% వాటా ఉన్నట్లుగా ఉంది. మొబైల్ ఫోన్స్ విషయంలోనూ కవిత తప్పుడు సమాచారం ఇచ్చారు. కవిత ప్రకటన రికార్డ్ చేసే సమయంలో ప్రత్యేకించి అడిగిన ప్రశ్నలకు కవిత అసంబద్ధ, రాజకీయ సమాధానాలు ఇచ్చారు. సాక్షాలను కూడా కవిత ధ్వంసం చేశారని చేశారు. కవిత ఇచ్చిన మొబైల్స్‌ను ఫోరెన్సిక్ పరీక్షల కోసం పంపిస్తే.. పది ఫోన్లలో కనీసం నాలుగు ఫోన్లను ఈడీ సమన్లు వచ్చిన ముందు ధ్వంసం చేశారు. విచారణలోనూ అసంబద్ధ సమాధానాలు ఇవ్వడంతో అరెస్ట్ చేశాం' అని కవిత రిమాండ్ రిపోర్టులో ఈడీ పేర్కొంది.

# ఆదాయం పెంచాం

-మొదటి పేజి తరువాయి

చౌక్‌ను రద్దు చేసిన బీఆర్ఎస్, అదే ధర్నా చౌక్‌లో బీఆర్ఎస్ ధర్నా చేసుకునేందుకు అవకాశం ఇచ్చాం. భేషజాలకు పోకుండా ప్రధాన మంత్రిని, కేంద్ర మంత్రులను కలసి రాష్ట్ర హక్కు రావాల్సిన వాటిని రాబట్టగలిగాం. కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. హంగులు, ఆర్భాటాలు లేకుండా పాలన సాగుతుంది. వైబ్రెంట్ తెలంగాణ 2050తో ముందుకు వెళ్తున్నాం. ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై కేసీఆర్ ఎందుకు స్పందించలేదు. ఈ అరెస్ట్ సీరియల్ లాంటిది. అరెస్ట్‌తో ఈ డ్రామా పతాక స్థాయికి వచ్చింది. సానుభూతి కోసం బీజేపీ,బీఆర్ఎస్ పాకులాడుతున్నాయి. కవితను అరెస్ట్ చేస్తుంటె తండ్రిగా కేసీఆర్ ఎందుకు రాలేదు. పార్టీ ఎమ్మెల్సీ అయిన కవిత అరెస్ట్‌ను కేసీఆర్ ఎందుకు ఖండించలేదు. తెలంగాణకు ఈడీ, మోదీ కలసే వచ్చారు. తెలంగాణకు ఇచ్చిన హామీల గురించి మోదీ ఎందుకు మాట్లాడడం లేదు. కాంగ్రెస్ దెబ్బతీయడానికి బీజేపీ,బీఆర్ఎస్‌లు నాటకం



ఆడుతున్నాయి. మోదీ, కేసీఆర్ ఇద్దరు కవిత అరెస్ట్ గురించి ఎందుకు మాట్లాడడం లేదు' అని సీఎం రేవంత్ అన్నారు.

### బీఆర్ఎస్‌లో ఎవ్వరూ మిగలరు..

తమ కుటుంబంలోని గందరగోళాన్ని హరీశ్‌రావు పరోక్షంగా చెప్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని బీఆర్ఎస్, బీజేపీ నేతలు అంటున్నారు. బీఆర్ఎస్ పెద్దలు మన ప్రభుత్వమే రాబోతుందని వాళ్ల ఎమ్మెల్యేలకు చెప్తున్నారట. ఈ విషయాన్ని నన్ను కలసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే లు నాకు చెప్తున్నారు. కొందరు బీఆర్ఎస్ నేతలకు మంత్రి పదవులు పంచేస్తున్నారట. మేము జాయినింగ్స్ చేసుకోవాలని నిర్ణయించుకుంటే బీఆర్ఎస్ నలుగురు, అయిదుగురు కంటే మిగలరు. మమ్మల్ని మా పనిచేసుకోనిస్తే..ప్రతిపక్షం పని ప్రతిపక్షం పని ప్రతిపక్షం పని చేసుకోనిస్తాం. మమ్మల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తే బీఆర్ఎస్‌లో ఎవ్వరూ మిగలరు. మా దగ్గర వ్యూహం ఉంది. ఎలాంటి ఇబ్బంది వచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటాం. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఏం మాట్లాడారో అందరికీ తెలుసు. నల్లగొండ సభలో నన్ను విమర్శించిన విషయం మర్చిపోయారా. భాష గురించి కేసీఆర్‌కు ఇప్పుడైనా గుర్తుకు రావడం మంచిదే. రాబోయే పార్లమెంట్ ఎన్నికలు మా ప్రభుత్వంకు రెఫరెండం. మా పరిపాలనను చూసి ఓటేయాలని ప్రజలను కోరుతున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## బీఎస్పీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా

హైదరాబాద్ : బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) కి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా చేశారు. ఈ మేరకు ప్రవీణ్ కుమార్ అధికారికంగా ట్వీట్ చేశారు. బరువెక్కిన హృదయంతో బీఎస్పీని వీడాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. తాను ఈ సందేశాన్ని టైప్ చేయలేకపోతున్నాను. కానీ కొత్త మార్గంలో వెళ్లే సమయం వచ్చినందున తాను తప్పక టైప్ చేయాల్సి వచ్చింది. దయచేసి క్షమించండి.. తనకు మరో మార్గం లేదు. కొత్త దారి ఎంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిస్థితులకు అనుగుణంగా కొత్తదారిలో నడుస్తాను. ఇటీవల తెలంగాణలో తీసుకున్న నిర్ణయాలు పార్టీ ప్రతిష్టకు నష్టం కలిగించకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నాను. స్వేరోగా తాను ఎవరినీ నిందించను. తనను నమ్మిన వారిని మోసం చేయను. మళ్లీ చెబుతున్నా.. చివరి వరకు బహుజన వాదాన్ని తన గుండెలో పదిలంగా దాచుకుంటాను అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్‌లో పేర్కొన్నారు.పొత్తు ఒప్పందంలో భాగంగా ఎన్ని ఒడిదుడుకులొచ్చినా ముందుకు సాగాల్సిందే. కష్టసుఖాలు పంచుకోవాల్సిందే. ఇదే నేను నమ్మిన నిజమైన ధర్మం. నిన్న బీఎస్పీ ? బీఆర్ఎస్ పొత్తు వార్త బయటికి వచ్చిన వెంటనే బీజేపీ ఈ చారిత్రాత్మక పొత్తును భగ్నం చేయాలని విశ్వప్రయత్నాలు (కవిత అరెస్టుతో సహా) చేస్తున్నది. బీజేపీ కుట్రలకు భయపడి తాను నమ్ముకున్న విలువలకు తిలోదకాలు ఇవ్వలేను. త ఈ ప్రస్థానాన్ని ఆపలేను అని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

## ఏపి భవన్ విభజన:

## ఉత్తర్వులు జారీ చేసిన హోం శాఖ




ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ భవన్ విభజనకు సంబంధించి ఎట్టకేలకు పీటముడి వీడింది. ఏపీ భవన్ విభజన అంశం పరిష్కారం అయ్యిందని తాజాగా హోం శాఖ అధికారంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆప్షన్-జీకి ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు అంగీకారం తెలిపాయని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం 11.536 ఎకరాలు కేటాయించారు. ఏపీకి 5.781 ఎకరాలు ఉన్న గోదావరి బ్లాక్, స్వర్ణముఖి బ్లాక్, నర్సింగ్ హాస్టల్‌లో 3.359 ఎకరాలు, పటౌడి హౌస్‌లో 2.396 ఎకరాలు కేటాయింపుకు సంబంధించిన కేంద్రం ప్రతిపాదనకు రెండు రాష్ట్రాలు అంగీకారం తెలిపాయి. ఈ మేరకు కేంద్ర హోంశాఖ బుధవారం ఉత్తర్వులు ఇచ్చింది. అదేవిధంగా తెలంగాణకు 8.245ఎకరాలు కేటాయించారు. తెలంగాణకు శబరి బ్లాక్‌లో 3.00 ఎకరాలు, పటౌడి హౌస్‌లో 5.245 ఎకరాలను కేటాయించినట్లు కేంద్ర హోంశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత భర్త,

## పీఆర్వో రాజేశ్, మరో ముగ్గురికి ఈడీ నోటీసులు

**సోమవారం తమ ఎదుట హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్న ఈడీ**

**కవిత ఇంట్లో సోదాల సమయంలో వీరి ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్న ఈడీ**

**నిన్న మొత్తం పది ఫోన్లు సీజ్ చేసిన ఈడీ అధికారులు**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత భర్త అనిల్, పీఆర్వో రాజేశ్, మరో ముగ్గురు అసిస్టెంట్లకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు ఇచ్చింది. సోమవారం తమ ఎదుట విచారణకు హాజరు కావాలని ఈడీ సూచించింది. ఈ మేరకు రౌస్ అవెన్యూ కోర్టుకూ ఈడీ వెల్లడించింది. నిన్న కవిత ఇంట్లో సోదాలు చేసిన సమయంలో కవిత ఫోన్‌లతో పాటు భర్త అనిల్ ఫోన్, పీఆర్వో రాజేశ్‌కు చెందిన రెండు ఫోన్లు, మరో ముగ్గురు అసిస్టెంట్లకు చెందిన ఫోన్లను ఈడీ సీజ్ చేసింది. మొత్తం పది ఫోన్లను స్వాధీనం చేసుకుంది. వీటిని తీసుకోవడానికి ఢిల్లీకి రావాలని వారికి తెలిపింది. ఢిల్లీ మద్యం కేసులో కవితను ఈడీ నిన్న అరెస్ట్ చేసింది. ఈ రోజు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచింది. కోర్టు ఆమెకు వారం రోజుల ఈడీ కస్టడీ విధించింది. ఈ నెల 23వ తేదీ వరకు ఆమెను ఈడీ అధికారులు విచారించనున్నారు. అంతలోనే ఇప్పుడు కవిత భర్తకు, మరో నలుగురికి ఈడీ నోటీసులు ఇవ్వడం గమనార్హం.

## మెట్రోపై 'మహాలక్ష్మి'ఎఫెక్ట్!

మెట్రో రైళ్లపైన 'మహాలక్ష్మి' ఎఫెక్ట్ పడింది. ప్రతిరోజు కిక్కిరిసి పరుగులు తీసే మెట్రో రైళ్లలో మహిళా ప్రయాణికుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. సిటీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం అందుబాటులోకి వచ్చిన తరువాత మధ్యతరగతి మహిళలు, ప్రైవేట్ రంగంలో పనిచేసే ఉద్యోగులు, విద్యార్థినులు కొంతమేరకు సిటీ బస్సుల్లోకి మారారు. దీంతో గతేడాది 5.10 లక్షలు దాటిన మెట్రో ప్రయాణికులు ప్రస్తుతం 4.8 లక్షల నుంచి 4.9 లక్షల మధ్య నమోదవుతున్నట్లు ఎల్అండ్‌టీ అధికావర్గాలు పేర్కొన్నాయి. ఏటేటా ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండగా మహాలక్ష్మి పథకం కారణంగా ఈ ఏడాది మహిళా ప్రయాణికుల సంఖ్య తగ్గుముఖం పట్టినట్లు పేర్కొన్నాయి. నగరంలోని మూడు ప్రధాన కారిడార్‌లలో మెట్రో రైళ్లు ప్రతి రోజు 1034 ట్రిప్పులు తిరుగుతున్నాయి. రద్దీ ఎక్కువగా ఉన్న నాగోల్%--%రాయదుర్గం, ఎల్‌బీనగర్%--%మియాపూర్ రూట్‌లలో ప్రతి 3 నిమిషాలకు ఒకటి చొప్పున మెట్రో అందుబాటులో ఉంది. జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ రూట్‌లో మాత్రం ప్రయాణికుల ఆదరణ తక్కువగా ఉండడంతో ఈ రూట్లో ప్రతి 15 నిమిషాలకు ఒకటి చొప్పున రైళ్లు నడుస్తున్నాయి. డిసెంబర్ 9వ తేదీ నుంచి మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చిన తరువాత మహిళా ప్రయాణికులు తగ్గారు. ఈ ఏడాదిలో ఆరున్నర లక్షలు దాటవచ్చునని అధికారులు అంచనా వేయగా, అందుకు భిన్నంగా మహాలక్ష్మి కారణంగా సుమారు 5 నుంచి 10 శాతం ప్రయాణికులు తగ్గడం గమనార్హం.

### గతేడాది రికార్డు స్థాయిలో రద్దీ...

గత సంవత్సరం జూలై మొదటి వారంలో రికార్డుస్థాయిలో 5.10 లక్షల మంది మెట్రోల్లో ప్రయాణం చేశారు. హైదరాబాద్ మెట్రో రైలు చరిత్రలో మొట్టమొదటిసారి ప్రయాణికుల సంఖ్య 5 లక్షలు దాటింది. రహదారులపైన వాహనాల రద్దీ, కాలుష్యం తదితర కారణాల దృష్ట్యా నగరవాసులు మెట్రోకు ప్రాధాన్యతనిస్తున్నారు. మరోవైపు వేగంగా, ఎలాంటి ఆటంకాలు లేనివిధంగా పూర్తి ఏసీ సదుపాయంతో ప్రయాణాన్ని అందజేయడంతో కూడా ఇందుకు మరో కారణం. నగరవాసులే కాకుండా పర్యాటకులు, వివిధ పనులపైన హైదరాబాద్‌కు వచ్చిన వాళ్లు సైతం మెట్రోల్లోనే ఎక్కువగా పయనిస్తున్నారు. గతేడాది లెక్కల ప్రకారం మియాపూర్%--%ఎల్‌బీనగర్ కారిడార్‌లో ప్రతిరోజు 2.60 లక్షల మంది పయనించగా, నాగోల్%--%రాయదుర్గం కారిడార్‌లో 2.25 లక్షల మంది రాకపోకలు సాగించారు. జూబ్లీస్ బస్‌స్టేషన్ నుంచి మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ వరకు రోజుకు 25,000 మంది ప్రయాణం చేశారు. కానీ మహాలక్ష్మి పథకం కారణంగా ఈ మూడు కారిడార్‌లలో కలిపి 30 వేల మందికి పైగా మహిళలు సిటీబస్సుల్లోకి మారినట్లు అంచనా. ప్రత్యేకంగా ఈ రెండు నెలల్లోనే ఆ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. అని ఎల్అండ్‌టీ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. మహాలక్ష్మి పథకంతో పాటు మరికొన్ని అంశాలు కూడా కారణం కావచ్చునన్నారు. మరోవైపు మెట్రోస్టేషన్‌లలో రాయదుర్గం, ఎల్‌బీనగర్, అమీర్‌పేట్, మియాపూర్ స్టేషన్‌ల నుంచి అత్యధిక మంది రాకపోకలు సాగిస్తున్నారు.

### వర్క్‌ఫ్రమ్ హోమ్ కూడా...

నగరంలో మెట్రో రైళ్లను ప్రారంభించినప్పటి నుంచి ఐటీ కారిడార్‌లకు రాకపోకలు సాగించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మెట్రో సేవలను గణనీయంగా వినియోగించుకున్నారు. క్రమంగా విద్యార్థులు, వివిధ రంగాలకు చెందిన ఉద్యోగులు మెట్రో శాశ్వత ప్రయాణికులుగా మారారు. ప్రస్తుతం ప్రతి రోజు 1.40 లక్షల మంది సాఫ్ట్‌వేర్ నిపుణులు, ఐటీ ఉద్యోగులు మెట్రో రైళ్లలో ప్రయాణం చేస్తున్నారు. కానీ కొన్ని సంస్థలు ఇంకా 'వర్క్‌ప్రమ్ హోమ్'ను కొనసాగిస్తున్నాయి. దీంతో చాలా మంది ఇంటి వద్ద నుంచే పని చేస్తున్నారు. ఈ కారణంగా మెట్రోల్లో ప్రయాణం చేసే సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల సంఖ్య ఆశించిన స్థాయిలో లేదని అధికారులు పేర్కొన్నారు. ఈ ఏడాది చివరి నాటికి సుమారు మెట్రో ప్రయాణికుల సంఖ్య 6.7 లక్షలకు చేరుకోవచ్చునని అంచనాలు వేయగా వివిధ కారణాల వల్ల అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.

# సంపాదకీయం

## కార్పొరేట్ క్విడ్ ప్రోకో..

ఎలక్టోరల్ బాండ్ వివరాలను వెల్లడించడానికి జూన్ 30 వరకు పొడిగింపు కోసం సుప్రీంకోర్టులో ఎస్బీఐ పిటిషన్ దాఖలు చేస్తే, ఈ పొడగింపు కుదరదంటూ.. మార్చి 12వ తేదిలోపు వివరాలు సమర్పించాలని ఆదేశించింది. దీంతో ఎస్బీఐ ఆ వివరాలను ఈసీకి అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది. సుప్రీంకోర్టు తీర్పు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభావం చూపుతుందని చెప్పవచ్చు. పాలక పక్షం ప్రాపకం కోసం పాకులాడని కార్పొరేట్ సంస్థ ఉంటుందా? అని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ వంటి ఆర్థిక వేత్తలు సందేహాలు వ్యక్తం చేయడం ఈ సందర్భంగా మన గుర్తించుకోవాలి. కార్పొరేట్ చందాల పై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతించదగిన పరిణామమే అయితే, అసలు సమస్య ఎన్నికల వ్యయం, దాని వెనక ఉండేటటువంటి అవినీతి, వ్యక్తిగత చందాల ద్వారా అవినీతి జరగదనే గ్యారెంటీ ఏమీ ఉండదనేది వాస్తవం. ఎన్నికల వ్యయం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయి,రాజకీయ పార్టీలు కార్యకర్తల చందాల మీద మాత్రమే ఆధారపడే రోజులు ఎప్పుడో పోయాయి. ప్రస్తుతం అవినీతికి దారి తీసే లొసుగులను చక్కదిద్దటం తక్షణావసరం. అందుకే ఓటర్లందరూ విద్యావంతులై ఆలోచించాలి. అవినీతికి కళ్లెం పడుతున్న ప్రభుత్వాలను కూల్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి.రాజకీయ చందాలకు చట్టబద్ధమైన నిధులను నియంత్రిత బ్యాంకింగ్ మార్గాల ద్వారా సేకరించడాన్ని ప్రోత్సహిస్తున్నామని, చందాలు ఇచ్చుకునే వారు రాజకీయ వేధింపులకు గురికాకుండా ఉండేందుకు పేర్లను గోప్యంగా ఉంచటం అవసరమని ప్రభుత్వం చేసిన వాదనను ధర్మాసనం గతంలోనే తోసిపుచ్చింది. కంపెనీలు చందాలు ఇస్తున్నాయి అంటే, బదులుగా ఏదైనా లబ్ధి పొందాలని ఆలోచన దాని వెనక దాగి ఉండే అవకాశాలు ఉంటాయని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. అంటే, ఇచ్చిపుచ్చుకునే ధోరణి (క్విడ్ ప్రో కో) ఇక్కడ పనిచేస్తుందని స్పష్టం చేశారు. స్వేచ్ఛాయుత ఎన్నికల ప్రక్రియకు ఈ ఇచ్చుకోవడం అనేది గొడ్డలిపెట్టు వంటిదని హెచ్చరించారు. బాండ్లు పారదర్శకతకు మసి పూస్తాయని గతంలో ఈ కేసు విచారణ సందర్భంగా ఆయన ఉటంకించారు.నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అత్యుత్సాహంతో అమలు చేసిన ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని 2024 ఫిబ్రవరి 15న చారిత్రాత్మకమైన తీర్పును వెలువరించింది. ఈ పథకం సమాచార హక్కును ఉల్లంఘిస్తున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బెంచ్ ఏకాభిప్రాయ తీర్పులో స్పష్టం చేసింది. అయితే, ఈ కేసులో ప్రధానంగా రెండు అంశాలు ఉన్నాయి. కార్పొరేట్లు రాజకీయ పార్టీలకు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా 'స్వచ్ఛందంగా' చెల్లించే చందాల సమాచారం గోప్యంగా ఉంచటం చెల్లుతుందా? తదనుగుణంగా ప్రజాప్రాతినిధ్య చట్టానికి, ఆదాయపు పన్ను చట్టానికి, కంపెనీల చట్టానికి చేసిన సవరణలు చెల్లుబాటు అవుతాయా? అనేది మొదటిది. ఇక రెండోది... కార్పొరేట్లు రాజకీయ పార్టీలకు 'అపరిమితమైన' చందాలు సమర్పించుకోవడానికి సంబంధించి కంపెనీల చట్టానికి చేసిన మరో సవరణ రాజ్యాంగబద్ధత గురించి. ఈ రెండు అంశాల్లోనూ కేంద్రానికి ప్రతికూలంగానే కోర్టు తీర్పు వెలువడింది.పౌరులు తమ 'ఓటు హక్కును సమర్థవంతంగా వినియోగించుకోవాలంటే రాజకీయ పార్టీలకు అందుతున్న నిధుల సమాచారం తెలుసుకోవడమనేది తప్పనిసరని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. కానీ ఈ పథకంలో పారదర్శకత లోపించడాన్ని సుప్రీంకోర్టు ఎత్తిచూపింది. రాజ్యాంగంలోని 19(1 )(ఏ) అధికరణాన్ని ఇది స్పష్టంగా ఉల్లంఘిస్తున్నది అని ఆయన తేల్చి చెప్పారు. ఈ తీర్పు పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీజేపీకి పెద్ద చెంపదెబ్బేనని చెప్పాలి. అంతేకాక ఎస్బీఐ ఈ బాండ్ల జారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. పైగా తీర్పు వెలువడే వరకు నగదుగా మార్చుకోని బాండ్లను పార్టీలు వెనక్కి తిరిగి ఇచ్చివేయాలని కూడా స్పష్టం చేసింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన 2019 ఏప్రిల్ 12 నుంచి మొత్తం అన్ని బాండ్ల వివరాలు సమర్పించాలని ఎస్బీఐని ఆదేశించింది. అదేవిధంగా, ఎలక్టోరల్ బాండ్ల ద్వారా నిధులు పొందిన రాజకీయ పార్టీల వివరాలను తెలపాలని పేర్కొంది. ఈ రెండు మార్చి 6వ తేదీలోగా జరగాలని గడువును కూడా విధించింది. కానీ దానిని జూన్ 30 వరకు పొడిగించాలని ఎస్బీఐ కోరింది.నిర్దిత పరిస్థితుల్లో కంపెనీలు రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చ వచ్చునని కంపెనీలు చట్టం(2013)లో 182 వ నిబంధన అనుమతిస్తున్నది. అయితే, 2017 లో 'ఫైనాన్స్ చట్టానికి' సవరణలు చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం అనేక మినహాయింపులను అమలులోకి తెచ్చింది. వీటి ఆధారంగా 2018 నుంచి ఎలక్టోరల్ బాండ్ల పథకం అమల్లోకి వచ్చింది. 2018 నుంచి 2022 మార్చి వరకు జారీ అయిన మొత్తం ఎలక్టోరల్ బండ్లలో 57 శాతం అంటే, రూ.5,271 కోట్లు బీజేపీకి వెళ్లాయి. ప్రతిపక్ష కాంగ్రెస్‌కు 951 కోట్లు మాత్రమే దక్కాయి. అంటే పథకంలో ఉన్న మొగ్గను సూచిస్తుంది.

# అమరజీవి ఆత్మార్పణానికి మరో కోణం

అమరజీవి'గా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి, ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆయన ఆమరణ నిరాహారదీక్ష ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసమే అనే మిగుల ప్రచారంలో ఉన్నా, దాని వెనక మద్రాసు నగర అంశం ప్రధానమని కొందరి అభిప్రాయము. రాష్ట్ర ఏర్పాటు అనేది చాలా తీవ్రమైన రాజకీయ సమస్యగా మారిపోగా, అలాంటి రాజకీయ సమస్య కోసం శ్రీరాములు దీక్ష చేయటానికి ప్రధానంగా మద్రాసు నగర భవిష్యత్తే అని పలు వ్యాసాలను బట్టి మరో కోణానికి బలం చేకూరు తున్నది. మహాత్మా గాంధీతో వ్యక్తిత్వానికి ప్రభావితులై, ఉద్యోగం వదిలి దాదాపు రెండు దశాబ్దాలు శ్రీరాములు సన్నిహితంగా మెదిలారు. జాతిపిత అహింస సిద్ధాంతాన్ని విశ్వసించి, పలుమార్లు ఆచరించి.. విజయం సాధించారు. అదే మార్గంలో దీక్ష చేయాలని నిర్ణయించారు. అస్పృశ్యతకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సందర్భంగా.. తనకు ఎదురవుతున్న సవాళ్లను తెలియజేస్తూ శ్రీరాములు రాసిన లేఖకు సమాధానంగా గాంధీజీ స్వదస్తూరితో ఇచ్చిన జవాబు... 'అన్ని విధాలుగా ప్రచారాన్ని కొనసాగించు. కానీ ఇప్పుడే దీక్ష వద్దు' అని గాంధీ పేర్కొన్నారు.



వివిధ రాష్ట్రాల్లో సత్యాగ్రహ ఉద్యమాలు చేస్తూ జైలుకెళ్లిన శ్రీరాములు బీహారు వంటి రాష్ట్రాల్లో కూడా సేవలు చేశారు. అనంతరం నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు. "మద్రాసును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలి" అని 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. "ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చాలంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడుతోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది". తర్వాత 15 రోజులకు భీమవరంలో స్వామి సీతారాంను శ్రీరాములు కలిసి, లక్ష్మీనారాయణకు రాసిన లేఖను, దానితోపాటు పంపించిన 'ఆంధ్ర రాష్ట్రం' అనే వ్యాసాన్ని చూపించారు. వాటిని పరిశీలించిన స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. దీక్ష చేయాలన్న శ్రీరాములు నిర్ణయాన్ని అభినందిస్తూనే.. "ప్రస్తుతానికి మద్రాసు నగర భవిష్యత్తును గూర్చి పట్టుబట్టడం ఉచితం కాదు" అని సూచించారు. కానీ, ఆయన సూచనను శ్రీరాములు అంగీకరించ లేదు. "మద్రాసు నగర భవిష్యత్తు నిర్ణయించే బాధ్యతను పండిట్ నెహ్రూకు అప్పగించటానికి వీలులేదు. మద్రాసు నగర పౌరులే ఆ నగరం భవిష్యత్తుని నిర్ణయించాలి. నా దీక్ష వలన మద్రాసు నగరంలోని తమిళ ప్రముఖుల్లో కొందరిలోనైనా హృదయ పరివర్తన ఏర్పడి.. మద్రాసు నగరాన్ని కేంద్ర పాలిత రాష్ట్రంగా ఏర్పరచడానికి వారు అంగీకరించగలరని నేను నమ్ముతున్నాను. ప్రజాభీష్టాన్ని అమలు జరపడమే పండిట్ నెహ్రూ వంతు" అని పేర్కొన్నారు. 1952 అక్టోబరు 19వ తేదీన తన దీక్ష ప్రారంభించడానికి ముందు పత్రికలకు శ్రీరాములు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో.. "మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం సాధించడానికి తీవ్రమైన కృషి జరగాలి" అని పేర్కొన్నారు. దీక్షకు ఐదు రోజుల ముందు మద్రాసు పౌరులకు చేసిన విజ్ఞప్తిలో ఆయన ఇలా పేర్కొన్నారు.. "ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని తగినంత ప్రచారం, ఆందోళన, లెక్కల సేకరణ మొదలైనవి ఇప్పటికే జరిగాయి. 1916లోనే ఆంధ్రోద్యమ ప్రచారం ముమ్మరం కావటంతో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్థాపన సమస్య అందరి దృష్టినీ ఆకర్షించింది. దానివలన కలిగిన తక్షణ ఫలితం అనిబిసెంటు అధ్యక్షతన 1917 డిసెంబరులో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేయడం. 'ఆ రాష్ట్ర కాంగ్రెసు సంఘం మదరాసు నగరం మీద తక్కిన మదరాసు రాష్ట్ర కాంగ్రెసు సంఘంతో సమానంగా హక్కు కలిగి ఉంటుంది' అని ఒక తీర్మానం కూడా ఆ సందర్భంగా ఆమోదించబడింది."ఆయనదీక్షను చేపట్టాక... విరమించడానికి రెండు షరతులు పేర్కొన్నారు. 1) మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం ఏర్పడటం. 2) భారత ప్రభుత్వం రాజ్యాంగం లోని 3వ ఆర్టికల్ కింద ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించటం. " పొట్టి శ్రీరాములు దీక్ష వెనుక లక్ష్యం గురించి ఆయన మేనల్లుడు ఎన్‌ఆర్ గుప్తా మాటల్లో.. "మద్రాసు ఉమ్మడి సొత్తుగా ఉండాలని ఆయన అనుకుంటూ వచ్చారు. మద్రాసు మన సొత్తు కావచ్చు. అయితే, వాళ్లు (తమిళులు) మనం చాలా కాలంగా కలసి ఉంటున్నాము.

అలాంటప్పుడు మనల్ని వాళ్లు వెళ్లిపొమ్మంటే ఎంత కష్టపడతామో.. వాళ్లను మనం వెళ్లిపొమ్మన్నా అంత కష్టపడతారు. అందువల్ల ఉమ్మడిగా నగరం చేస్తే బాగుంటుందన్నారు." "మరి నిర్వివాద ప్రాంతాలతో చాలామంది రాష్ట్రం కావాలంటున్నారు కదా! అంటే.. 'మనం మద్రాసు ఎందుకు వదులు కోవాలి? వేరేచోటకు వెళ్లి మట్టిలోను, ఇటుకల్లోను రూ. 15-20 కోట్లు ఎందుకు పోసు కోవాలి? ఇంత డబ్బు ఎందుకు వృథా చెయ్యాలి? త్వరగా రాష్ట్రం వస్తుందని ఉన్న హక్కు ఎవరైనా వదులు కుంటారా? అసలు ఆ మాటకు వస్తే మద్రాసుపై మనకు ఎక్కువ హక్కు ఉంది. ఇదంతా గుర్తించే ధార్ కమిటీ మద్రాసును ప్రత్యేక రాష్ట్రం చెయ్యాలని న్యాయంగా తీర్పు చెప్పింది. మన రాజధాని ఈ నగరంలో వద్దు అని అంతా అంటే నేను ఏమంటా? ఆంధ్ర రాష్ట్రపు రాజధాని వేరేచోట పెట్టుకోవచ్చు. అయితే, ఈ వ్యవహారాన్ని సామరస్యంతో పరిష్కరిం చుకోవాలి." అయితే, మద్రాసు కోసం ఎందుకు ఉపవాసం చేయటం, విడిచి పెట్టవచ్చు కదా? అని తాను అడిగానని, అందుకు శ్రీరాములు స్పందిస్తూ.. "నేను చచ్చిపోవాలని చెయ్యడం లేదు. మనకు న్యాయమైన హక్కు ఉన్నదనటం కోసం చేస్తున్నాను. అదివస్తే సంతోషిస్తాను. రాకపోతే చచ్చిపోతాను. నేను పోతే దీన్ని సాధించటానికి ఎవరికైనా అవకాశం ఉండవచ్చు" అన్నారని గుప్తా తెలిపారు. (ఆంధ్ర పత్రిక: 18 డిసెంబర్ 1952) ప్రకాశం పంతులు మాటల్లో చెప్పాలంటే.. "ఉపవాసం చెయ్యడానికి ఎవ్వరూ స్థలం ఇవ్వకపోతే అట్టలు కట్టుకొని, వీధుల్లో తిరిగి ప్రాణాలైనా అర్పిస్తానన్న పట్టుదల గల మనిషి శ్రీరాములు". ఆయనకు ఆశ్రయం ఇచ్చేందుకు బులుసు సాంబమూర్తి ముందుకు వచ్చారు. పొట్టి శ్రీరాములు 1952 అక్టోబర్ 19వ తేదీన బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ దీక్ష ప్రారంభించారు. 1952 అక్టోబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. మద్రాసు లేకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డిసెంబర్ 19వ తేదీన లోక్‌సభలో ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఈ మేరకు వాంఛూ కమిటీని ఏర్పాటు చేశారు. 1953 అక్టోబర్ 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. 2008 మే 22వ తేదీన నెల్లూరు జిల్లా పేరును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఆకాశవాణి మేటి గాయకురాలు

శ్రీరంగం గోపాలరత్నం ఆకాశవాణి ద్వారా సమర్పిత భక్తిరంజని ద్వారా శ్రోతల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న అలనాటి మేటి సంగీతజ్ఞులు. కర్ణాటక శాస్త్రీయ సంగీత సభల ద్వారా, భక్తిరంజని ద్వారా, రేడియో నాటకాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు, శ్రోతలకు చిర పరిచితులు, విజయవాడ కేంద్రంలో దాదాపు 20 సంవత్సరాలు స్టాఫ్ ఆర్టిస్టుగా పని చేశారు. ఆ తర్వాత పదవీ విరమణ చేసి సికిందరా బాదు సంగీత కళాశాల ప్రిన్సిపాల్గా పనిచేశారు. శ్రీరంగం గోపాలరత్నం (1939 - మార్చి 16, 1993) అలనాటి ఆకాశవాణిలో శాస్త్రీయ, లలిత సంగీత గాయకురాలు. కూచిపూడి, యక్షగాన, జావళి, యెంకి పాటలు పాడడంలో ఆమెది అందె వేసిన చేయి. అన్నమయ్య పదాలు, క్షేత్రయ్య పదాలు, మీరా భజన గీతాలు మొదలైనవి ఆమె ఆలపించిన పాటల్లో ప్రాచుర్యం పొందినవి. 1992 లో ఆమెకు భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ పురస్కారం లభించింది. ఆమె 1939 సంవత్సరంలో విజయ నగరం జిల్లా పుష్పగిరిలో వరదా చార్యులు, సుభద్రమ్మ దంపతు లకు జన్మించారు. ఆమె 1956లో సంగీతంలో డిప్లొమా తీసు కున్నారు . తల్లికి మేనమామ అయిన అప్ప కొండమాచా ర్యులు రాసిన రెండు హరికథలను పాలకొల్లు సభలో తొమ్మిదేళ్ళ వయసులో గానం చేయడం ద్వారా ప్రదర్శనలను ప్రారంభించారు. కవిరాయని జోగారావు ఆమెకు ప్రధాన సంగీత గురువు. ద్వారం వెంకటస్వామి నాయుడు, శ్రీపాద పినాకపాణి వద్ద కూడా సంగీతాన్ని అభ్యసించారు. తొలిసారిగా విజయవాడ ఆకాశ వాణిలో 1957 సంవత్సరం నిలయ విద్వాంసురాలిగా చేరారు. అప్పటి నుండి రెండు దశాబ్దాల పాటు శాస్త్రీయ, లలిత సంగీత బాణీలతో శ్రోతలకు విందు చేశారు. ఎందరో ప్రముఖ సంగీత సాహిత్య ప్రముఖు లతో కలిసి ఆమె ఎన్నో కార్యక్రమా లను సమర్పించారు. ఆమె కంఠం నుంచి అలవోకగా జాలువారిన అన్నమయ్య పదాలు, క్షేత్రయ్య పదాలు, మీరా భజన గీతాలు శ్రోతల హృదయాలలో చెరగని ముద్రలు వేశాయి. భామా కలాపం యక్షగానం, నౌకా చరితం ఆమె ప్రతిభకు నిదర్శనాలుగా నిలిచా యి. ఆమెకు అత్యంత కీర్తిని తెచ్చినది సంగీత ప్రధానమైన రేడియో నాటకం మీరాబాయి. ఆల్ ఇండియా రేడియోలో భక్తిరంజని కార్యక్రమాల్లో ఆమె భాగస్వామ్యం ఎన్నదగినది. అన్నమాచార్య కీర్తనలకు బాణీలు సమకూర్చారు. శ్రీ వేంకటేశ్వర వైభవం చిత్రంలోని ఒక పిలుపులో పిలిచితే పలుకుతావటా పాట యావత్ ఆంధ్రదేశం వ్యాపించింది. ఈ గీతాన్ని రచించినది ఏడిద కామేశ్వర రావు. తిరుమల తిరుపతి దేవస్థానం 60లలో నిర్మించిన "శ్రీ వేంకటేశ్వర వైభవం" డాక్యుమెంటరీ చిత్రంలో ఈ పాటను ఉపయోగించారు. ఈ పాటను మోహన (హిందూస్తానీ: భూపాలీ) రాగం, తిశ్రగతి తాళంలో ప్రముఖ కర్ణాటక, లలిత సంగీత గాయని కుమారి శ్రీరంగం గోపాల రత్నం గానం చేయగా అనూహ్య ప్రజాదరణ పొందింది. బికారి రాముడు చిత్రంలో ఆమె పాడిన నిదురమ్మా నిదురమ్మా గీతం బహుళ పాచుర్యం పొందింది. సుబ్బశాస్త్రి' (1966) సినిమాలోని శ్రీరంగంలోని ప్రసిద్ధ కన్నడ సినిమా పాట కృష్ణాన కొలలిన కరే... అయిదు దశాబ్దాల తర్వాత కూడా కర్ణాటక అంతటా ప్రసిద్ధి చెందింది. మ్యూజిక్ ఎకాడమీ మదరాసులో 1960 దశకంలో పలు మార్లు పాడారు. శ్రీరంగం శాస్త్రీయ సంగీతం పాడినా, లలిత సంగీతం పాడినా, భక్తి గేయం పాడినా, నాటక, నాటికల్లో పద్యం చదివినా ఏ పాటైనా చివరకు మంగళ హారతి పాడినా పూర్తిగా అంకితమై, మమే కమై న్యాయం చేకూర్చే వారు. మైసూరు, బెంగుళూరు, కలకత్తా, నాగపూరు, సేతూర్ (కేరళ) తదితర పట్టణాలలో బహు కచేరీలు చేశారు. తిరువయ్యూరులో త్యాగ రాజోత్సవ ములో ... శ్యామ శాస్త్రులవారి గృహంలో కూర్చొని పాడినపుడూ ఓ రానుభూతి పొందానని చెపుతుండే వారు. కచేరీ జరుగుతుండగా ఉత్సాహం పట్టలేక 94 సంవత్సరాల సేకూర్ జమీందారు కంజీరా తీసికొని వాక చేరికి వాయించిన సందర్భం అనందభరితురాల్ని చేసిందని పదేపదే గుర్తు చేసుకుంటుండే వారు. ఆమె ఆకాశవాణి కళాకారిణిగా, హైదరాబాద్‌లోని ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్‌గా, తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా, డీన్‌గా బాధ్యతలు నిర్వహించారు. 1969లో తిరుమల - తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసు రాలిగా సేవలందించారు. 1977లో హైదరాబాదు లోని తెలుగు విశ్వ విద్యాలయం ఆవిర్భావంతో లలిత కళా పీఠానికి ప్రత్యేక అధికారిణిగా నియమితు లయ్యారు. ఆమె గాన కోకిలగా, సంగీత కళానిధిగా, సంగీత రత్నగా గుర్తింపు పొందారు. ఆమె 1979 మరియు 1980 మధ్య విజయ నగరం మహారాజా ప్రభుత్వ సంగీత మరియు నృత్య కళాశాల ప్రిన్సి పాల్‌గా పనిచేశారు. 1992లో భారత ప్రభుత్వం ఆమెను 'పద్మశ్రీ' గౌరవంతో సత్కరించింది. గానకళా తపస్విని గోపాల రత్నం 1993 మార్చి 16న పరమ పదించారు.



# స్థానిక వార్తలు

# రైతుల ధర్నాలతో దిగివచ్చిన అధికారులు

**- రైతులకు న్యాయం చేస్తామని హామీ**






**వాస్తవ నేస్తం,కోటగిరి:** మండలకేంద్రంలోని శుక్రవారం రైతులు నకిలీ విత్తనాలు విక్రయించి మమ్మల్ని మోసం చేశారని రైతులు రహదారిపై ధర్నా చేయడంతో శనివారం అధికారులు దిగి వచ్చారు. వ్యవసాయ శాఖ ఏడీఏ విరస్వామి మన గ్రోమర్ సెంటర్ ని తనికి చేసి విత్తనాలను సరఫర చేసిన కంపెనీ బిల్లులను పరిశీలించి సంబంధిత కంపెనీ అధికారికి చరవాణి ద్వారా మాట్లాడి విత్తనాలకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో పాటుగా లైసెన్స్ ను తీసుకొని రావాలని ఆదేశించారు. తదనంతరం నష్టపోయినటువంటి రైతుల యొక్క పంట పొలాలను స్వయంగా వెళ్లి పరిశీలించి సంబంధిత రైతులతో మాట్లాడి గ్రోమర్ సెంటర్ లో కొనుగోలు చేసిన విత్తనాల సమాచారాన్ని సెకరించి ప్రతి యొక్క రైతుకి నష్టపోకుండా న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రంంలో ఎంఏఓ శ్రీనివాస్, ఏఈఓ లు గౌస్, హస్మా, సందీప్, రైతులు పాల్గొన్నరు.

## మేర కుల సంఘం ఆధ్వర్యంలో సీఎంకు పాలాభిషేకం



**వాస్తవ నేస్తం,బెల్లంపల్లి:** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో మేర కుల సంఘం తాండూరు మండల అధ్యక్షుడు మంతెన శివకృష్ణ ఆధ్వర్యంలో ఐబి చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం శివకృష్ణ మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కుల సంఘాలు మరింత బలపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కులవృత్తులు వారి స్వయంకృషితో ఎదిగే విధంగా ప్రోత్సహించడం సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో కుల సంఘాల కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలుతోపాటు కార్పొరేషన్ల ఏర్పాటు ఆలోచన అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మేర సంఘం నాయకులు మాడిశెట్టి విజయ్ కుమార్, రామగిరి సంజీవ్, రామగిరి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్టును ఖండిస్తూ మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



**వాస్తవ నేస్తం,బోనకల్:** ఎమ్మెల్సీ కవిత ను ఈడి అధికారులు అక్రమంగా అరెస్టు చేశారంటూ బోనకల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జడ్పిటిసి బానోతు కొండ, పార్టీ మండల కార్యదర్శి మోదుగు నాగేశ్వరరావు లు మాట్లాడుతూ... కావాలనే పార్లమెంటు ఎన్నికలవేళ బిజెపి పార్టీ, బిఆర్ఎస్ పార్టీని దెబ్బతీయాలనే ఇలా కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని వారు విమర్శించారు. ఇలాంటి అక్రమ అరెస్టులతో బిఆర్ఎస్ పార్టీని దెబ్బతీయాలని చూస్తే రాబోయే రోజుల్లో తగు గుణపాఠం చెప్పవలసి ఉంటుందని వారన్నారు. అక్రమ అరెస్టుకు గురైన కవితకు పార్టీ అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లి ప్రసాద్, తేలూరి రమేష్, మోర్ల నరసింహారావు, నోముల వెంకటేశ్వరరావు, ధూప కృష్ణ, పండగ సీతారాములు, గోంగూర రమేష్, తదితర నాయకులు పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను జయప్రదం చేయండి




**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సదాశిపేట భవిత జూనియర్ కళాశాల ఆవరణంలో భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవిత జూనియర్ కళాశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ బాల్ రాజ్ మాట్లాడుతూ.. భగత్ సింగ్ పేరు మీద క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ క్రీడా పోటీల కార్యక్రమాల్లో యువతి యువకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ.. భగత్ సింగ్ యువజన వారోత్సవాలను సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా క్రీడా పోటీలు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలు, డ్రాయింగ్ కాంపిటీషన్, సాంస్కృతిక కార్యక్రమాలను డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిందిగా యువతి, యువకులను, విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, భవిత జూనియర్ కళాశాల డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, బ్యాట్మెంటన్ అసోసియేషన్ సభ్యులు ఎంఏ గాని, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు మధు, సాయి రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కిలో గంజాయిపై 50 వేల ఆదాయం

**హైదరాబాద్ :** ఓ మామూలు కిరాణ దుకాణం నిర్వహించే మహిళ బ్యాంకు ఖాతాలో కోట్ల రూపాయల నగదుతోపాటు నగరంలోని పలు ప్రాంతాల్లో కోట్ల రూపాయల విలువైన స్థిరాస్తులు ఉండటం తెలంగాణ న్యాబ్ పోలీసులు గుర్తించారు. ఇంత పెద్ద మొత్తంలో ఎలా సంపాధించిందో తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టిన పోలీసులకు విచారణలో విస్తుపోయే వాస్తవాలు తెలిశాయి. ఏకంగా గంజాయి దందా నిర్వహిస్తోన్న కిరాణా కొట్టు మహిళ కేవలం ఎనిమిదేళ్లలో భారీగా కూడబెట్టినట్లు గుర్తించారు. హైదారబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో నివసిస్తోన్న నీతూబాయి సాదాసీదా కిరణా దుఖానం నడిపిస్తోంది. అయితే ఆమె బ్యాంకు ఖాతాలో రూ.1.63 కోట్ల నగదు,హైదరాబాద్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో రూ.2 కోట్ల విలువైన స్థిరాస్థులు ఉన్నట్లు తెలంగాణ న్యాబ్ పోలీసులు గుర్తించారు. నీతూబాయి కుటుంబ నేపథ్యం ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. దీంతో న్యాబ్‌అధికారులు డెకాయ్ ఆపరేషన్ చేపట్టారు. దర్యాప్తులో పోలీసులకు షాకింగ్ విషయాలు తెలిశాయి. గుట్టుచప్పుడు కాకుండా గంజాయి విక్రయాలు సాగిస్తోన్న నీతూబాయి..

# లోకసభ ఎన్నికలకు ముందు రాజకీయ కక్షతోనే అరెస్టు

**ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసన**



**వాస్తవ నేస్తం,కోదాడ:** బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత అరెస్టు అక్రమమని, సుప్రీం కోర్టులో కేసు పెండింగులో ఉండగా ఈడీ సోదాలపేరుతో అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో అక్రమ అరెస్టును ఖండిస్తూ బిఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాజకీయ సీరియల్ తలపించేలా ఇన్నిరోజులు విచారణ పేరుతో అయోమయానికి గురిచేసిన కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈడీ తీరా లోకసభ ఎన్నికలకు ముందు అకారణంగా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం రాజకీయ కక్షలకోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేయడమేనని దుయ్యబట్టారు. ఇది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమేనన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రగతి పథంలో ముందుకుపోయిన రాష్ట్రాన్ని చెల్లా చెదురు చేసి తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు బీజేపీ జాతీయ నేతలు పన్నిన రాజకీయ కుట్రలో భాగమేనన్నారు. రాజకీయ కుయుక్తులతో తెలంగాణ సాధకుడు కేసీఆర్ మనోధైర్యాన్ని ఇంచుక మందం కూడా కదిలించలేరని, ఇటువంటి ఎన్నో ఆటుపోట్లను చూసిన ఉక్కుగుండె కేసీఆర్ ది అన్నారు. ఇటువంటి చర్యలకు బెదిరేదిలేదనీ, ఎమ్మెల్సీ కవితకు యావత్ తెలంగాణ సమాజం అండగా నిలుస్తుందని స్పష్టం చేసారు. ఈ వ్యవహారం పై చట్టసభల్లో న్యాయస్థానాల్లో పోరాడుతామన్నారు. కవిత వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బెజవాడ శ్రవణ్, తాళ్లూరి శ్రీనివాస్,మామిడి రామారావు, అల్వాల వెంకట్, శెట్టి సురేష్ నాయుడు, కొమరగిరి గోపాలకృష్ణ, ములుగురి నాగరాజు, పిట్టల భాగ్యమా, గంధం పాండు, కార్ల సుందర్ బాబు, అక్కినపల్లి జానకి రామాచారి, మాజీ సర్పంచ్ కోటేష్, సంగిచెట్టు గోపాల్, దిలీప్, వీరబాబు, బాబురావు, బిక్షం, అంబేద్కర్, మోజస్, వెంకటప్పయ్య, శ్రీనివాస నాయక్, అన్న పాక కోటేష్, కార్యకర్తలు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# గిరిజనులను కులం పేరుతో దూషించటంపై గిరిజన సంఘం నేతల ఆగ్రహం

**ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్**



**వాస్తవ నేస్తం,బోనకల్:** బోనకల్ గ్రామానికి చెందిన గుగులోతు శ్రీను అనే గిరిజన వ్యక్తి తన వ్యక్తిగత కూలి పనులు ముగించుకొని ఇంటికి వెళుతూ స్థానిక సినిమా హాలు థియేటర్ ఎదురుగా ఉన్న చిన్న హొటల్ దగ్గర టీ తాగుతూ ఉండగా అదే బోనకల్ గ్రామానికి చెందిన మరీదు శ్రీను మద్యం సేవించి ఉన్నాడు. టీ తాగుతున్న గుగులోతు శ్రీను పై కులం పేరుతో దూషిస్తూ, బూతులు తిడుతూ మరీదు శ్రీను దగ్గర ఉన్న బీరు బాటిల్ తో తనపై దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయని గుగులోతు శ్రీను అన్నారు. దీంతో బాధితుడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.

**గిరిజనులను కులం పేరుతో దూషించటంపై గిరిజన సంఘం నేతలు ఆగ్రహం..**

గిరిజనుడైన గుగులోతు శ్రీనును బీరు బాటిల్ తో కొట్టడమే కాకుండా కులం పేరుతో దూషించిన మరీదు శ్రీను పై గిరిజన సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బోనకల్ మండలంలో కేవలం బోనకల్ - రావినూతల గ్రామాలలోనే లంబాడ గిరిజనులు అతికొద్ది మంది ఉన్నారని, వ్యక్తిగత కక్షలతో కావాలనే మందు సీసా తో దాడి చేసి తల పగలగొట్టి ఇలా కులం పేరుతో దూషిస్తూ విచ్చలవిడిగా మాట్లాడుతున్న మరీదు శ్రీను పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి గిరిజనులకు న్యాయం చేయాలని ఆ సంఘం నేతలు గుగులోతు పంతులు నాయక్, గుగులోతు రమేష్, గుగులోతు నాగేశ్వరరావు, గుగులోతు నరేష్, బానోతు మురళి, బోడ శ్రీనివాస్ తదితరులు పోలీసులను కోరారు.

## ఐదు కోట్ల విలువ గల గంజాయిని దహనం చేసిన పోలీసులు

**1982 కిలోల ప్రభుత్వ నిషేధిత గంజాయిని దహనం**





**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ లలో నమోదైన ఎనిమిది కేసు ల్లో నిందితుల నుండి పట్టుబడిన 1982 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయిని దహనం చేసినట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. శనివారం జిల్లాలోని కోహిర్ మండలం, పైడిగుమ్మల్ గ్రామ శివార్లలో గల ఫైరింగ్ రేంజ్ వద్ద దహనం చేశారు. దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారు 5 కోట్ల ఉంటుందని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్, అదనపు ఎస్పీ సంజీవ రావు, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## తిమ మల్టీప్లెక్స్‌లో పోలీసుల తనిఖీలు

**భారీగా నగదు స్వాధీనం**

**కరీంనగర్ :** కరీంనగర్ లోని ప్రతిమ మల్టీప్లెక్స్ లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం అర్ధరాత్రి నుంచి సోదాలు నిర్వహిస్తున్నారు. తనిఖీలలో భారీగా డబ్బులు సీజ్ చేసినట్లు సమాచారం. మాజీ ఎంపీ వినోద్ రావుకు కుటుంబ సభ్యులకు చెందిన భవనం కావడం విశేషం. పోలీసులు 6 కోట్ల పైగా డబ్బులు సీజ్ చేసినట్లు తెలిసింది.

# కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం



**వాస్తవ నేస్తం,కోటగిరి:** ఎమ్మెల్సీ కవితను అక్రమంగా ఈడీ అధికారులు అరెస్టు చేసి ఢిల్లీకి తరలించారని బీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టు నిరసిస్తూ కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చెసి కేంద్ర ప్రభుత్వనికి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పత్తి లక్ష్మణ్, కూచి సిద్దులు,శ్రీధర్ బాబు, సిరిగిరి సాయిబాబు, ఆనంద్, సుద్దులం సాయిలు, బొట్టే గజేందర్,జుబేర్, ఫారూక్,దయానంద్, గురునాథ్, అంబటి గంగప్రసాద్ గౌడ్,బీర్కూర్ శ్యామ్, కప్ప సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆఫ్రికన్ ప్రజలను చంపుతున్న సముద్ర తాబేలు..



ప్రపంచంలోని చాలామంది సీ ఫుడ్స్ తినడానికి ఎంతో ఇష్టపడుతూ ఉంటారు. చేపలు, పీతలు, రొయ్యలు, తాబేలు ఇలా చాలా రకాల సీ ఫుడ్స్ ని తింటూ ఉంటారు. అలాగే ఇటీవలి కాలంలో ఆఫ్రికాలోని జాంజిబార్‌లో తాబేలు మాంసం తిని 9 మంది మృత్యువాత పడ్డారు. అయితే వారిలో 8 మంది పిల్లలు ఉండగా ఒకరు పెద్దవారు ఉన్నారు. వారితో పాటు మరో 78 మంది కూడా ఆసుపత్రి పాలయ్యారు. పెరుగుతున్న మరణాలు, రోగుల సంఖ్య సముద్ర తాబేలు మాంసం తినడం సురక్షి తమేనా అనే ప్రశ్నలను మరోసారి లేవనెత్తింది. అయితే తాబేలు మాంసంలో ఉన్న కిలోనిటాక్సిసిజం వారి మరణాలకు కారణం అని వైద్యనిపుణులు చెప్పారు. ఇంతకీ వారి మరణాలకు కారణం అవుతున్న కిలోనిటాక్సిజం అంటే ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. కిలోనిటాక్సిసిజం అనేది తాబేళ్ల నుండి విడుదలయ్యే విష పదార్థం. దీని వల్ల మానవులకు హాని కలుగుతుంది. సముద్ర తాబేళ్లు వాటి సుదీర్ఘ జీవితానికి ప్రసిద్ధి చెందాయి. అయితే వాటి పైభాగంలోని గట్టి షెల్ లోపల ఒక రకమైన విషపూరిత పదార్థం ఉంటుంది. దీనిని కిలోనిటాక్సిన్ అంటారు. తాబేళ్లలో మాత్రమే కాకుండా ఇది అనేక ఇతర జల జంతువులలో కూడా కనిపిస్తుంది.తాబేళ్లు తమను తాము రక్షించుకోవడానికి ఈ విషాన్ని ఉపయోగిస్తాయి. ఏదైనా నీటి జంతువు లేదా ఏదైనా బెదిరింపులకు గురైనప్పుడు అవి ఆ విషాన్ని విడుదల చేస్తాయి. ఇది వాటిని వేటాడే జంతువుల నుండి రక్షిస్తుంది. ఈ విషం మనుషులకు ముప్పుగా మారింది. దీని విషం కొన్ని పరిస్థితులలో మనుషులకు చేరుతుంది. ఉదాహరణకు తాబేలు మాంసం తినాలనుకున్నప్పుడు వంట చేసే సమయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. తాబేలు గుడ్లు లేదా శరీర ద్రవాలతో కలిసినప్పుడు కూడా ప్రమాదం పెరుగుతుంది. దీని మాంసం సరిగా ఉడకకపోవడం లేదా తినే సమయంలో అజాగ్రత్తగా ఉండటం వల్ల మనుషులకు దీని విషం ఎక్కుతుందని నిపుణులు చెబుతున్నారు. జాంజిబార్‌తో సహా అనేక ద్వీపాలలో తాబేళ్లను తింటారు. తాబేలు విషం శరీరంలోకి చేరినట్లయితే కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాంతులు, కడుపు నొప్పి, విరేచనాలు వంటివి. తీవ్రమైన సంద ర్భాల్లో శరీర భాగాలు పనిచేయడం ఆగిపోవచ్చు. అలాగే మరణం కూడా సంభవించవచ్చు. అక్కడ కూడా ఇలాంటి ఉదంతాలు వెలుగులోకి వచ్చాయి. అయితే ఇలాంటి ఉదంతాలు వెలుగులోకి రావడం ఇదే తొలిసారి కాదు. దీని కారణంగా నవంబర్ 2021లో కూడా ప్రజలు చనిపోయారు.

# అనుబంధాలు చెదురుతున్నాయ్.. అసలు రీజన్ ఇదే..



లోకజ్ఞానం తెలియాలంటే నలుగురిలో కలవాలి. అందరితో మాట్లాడుతూ ఉండాలి అంటారు పెద్ద లు. అంతేకాదు కుటంబ సభ్యులతో, ఆత్మీయులతో రెగ్యులర్‌గా మాట్లాడుతూ ఉంటేనే ప్రేమలు మరింతగా చిగురిస్తాయి. బంధాలు బలపడతాయి. ఒకరినొకరు బాగా అర్థం చేసుకోగలుగుతారు. అనురాగం, ఆప్యాయతలకు ఇక్కడ కొదువుండదు. ఒక విధంగా చెప్పాలంటే సామాజిక జీవితంలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ విత్ అవుట్ కమ్యూనికేషన్ నథింగ్ ఎనీ థింగ్ అని చెప్పొచ్చు. కానీ ఇప్పుడా పరిస్థితిలో మార్పు వస్తోంది. ఆధునిక టెక్నాలజీ, ముఖ్యంగా సెల్‌ఫోన్లు, స్క్రీన్లతో గడిపే సమయం మానవ పరస్పర చర్యలను నిరోధిస్తోంది. ప్రత్యక్ష అనుబంధాలలోని మాధుర్యాన్ని ఆస్వాదించకుండా చేస్తోంది. ఈ పరిస్థితినే మానసిక నిపుణులు 'టెక్నోఫెరెన్స్'గా పేర్కొంటున్నారు. ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ పరస్పరం మాట్లాడుకోవడం, అభిప్రాయా లు, ఆలోచనలు పంచుకోవడం ద్వారా మాత్రమే ఆనందంగా, ఆరోగ్యంగా ఉండగలుగుతారు. ఇది తర తరాల మానవ అనుభవాల సారాంశం. కానీ మోడర్న్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక ఈ బంధాలకు బీటలు వారుతున్నాయని నిపుణులు చెప్తున్నారు. స్మార్ట్ ఫోన్లు, టీవీలు, టాబ్లాయిడ్స్ వంటి వివిధ స్క్రీన్లు ఇందులో కీ రోల్ పోషిస్తున్నాయి. ఆఫీసు నుంచి ఇంటికి వచ్చిన ఒక వ్యక్తి తన పిల్లలతో, కుటుంబ సభ్యులతో మాట్లాడటం మానేసి ఫోన్‌లో నచ్చిన అంశాలను స్క్రోల్ చేస్తూ కూర్చుంటున్నారు. పిల్లలు రాగానే పుస్తకాలు పట్టడానికి బదులు ఫోన్లలో వీడియో గేమ్స్ ఆడటానికి మొగ్గ చూపుతున్నారు. ఫ్యామిలీతో సమయం కేటాయించడానికి బదులు సీరియల్స్, సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు ఇంకొందరు. ఇలాగైతే ఒకరినొకరు ఎలా అర్థం చేసుకోగలుగుతారు?.


ఖాళీ సమయం దొరికితే కుటుంబ సభ్యులంతా కలిసి ప్రేమగా మాట్లాడుకోవడానికి బదులుగా ఈరోజుల్లో ఎక్కువ శాతం కుటుంబాల్లో ఏం జరుగుతుందో అందరికీ తెలిసిందే. ఎవరికివారు ఫోన్లలో తలదూర్చుతున్నారు లేదా టీవీల్లో సినిమాలు, సీరియల్స్ వంటివి చూస్తూ కాలక్షేపం చేసేస్తున్నారు. ఇక్కడే మొదలవుతోంది అసలు ప్రాబ్లం. ప్రత్యక్షంగా మాట్లాడుకోకపోవడం, ఒకరి బాధలు, సంతోషాలు, సరదాలు పంచుకోకపోవడం కారణంగానే నేడు తమ పిల్లల మనస్తత్వం ఏంటో తల్లిదండ్రులకు తెలియకుండా పోతోంది. అలాగే తమ పేరెంట్స్ మనసులో ఎంత ప్రేమ ఉందో, పిల్లల జీవితాలకు సబంధించి వారి అభిప్రాయం, ఉద్దేశం, ప్లాన్ ఏమిటో ఈతరం పిల్లలకు తెలియడం లేదు. ఇక ఆర్థికపరమైన అంశాలు, బాధలు కుటుంబంలో ఆ బాధ్యత మోసే తల్లి లేదా తండ్రి ఎవరో ఒకరికి సంబంధించిన అంశంగానే చూస్తున్నారు తప్ప అందరూ కలిసి మంచీ చెడు మాట్లాడుకోవడం లేదు.

# ఇంట్లో ఈ మొక్కలు అసలు నాటకూడదు



సాధారణంగా మనం మన ఇళ్లలో అనేక రకాల మొక్కలు నాటుతాం, వాటిలో ఎక్కువగా తులసి , కలబంద అయితే ప్రతి ఒక్కరి ఇంట్లో కనిపిస్తాయి. ఈ మొక్కలు గాలిలోని కార్బన్ డై ఆక్సైడ్‌ను గ్రహించి మనకు ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. ముఖ్యంగా ఇంట్లో పూల చెట్లను నాటేటప్పుడు వాస్తు ప్రకారం కూడా పురోగతి ఉంటుంది. అయితే, వాస్తు ప్రకారం కొన్ని మొక్కలను ఈ కారణంగా ఇంట్లో నాటకూడదు. ఆ ఇంట్లో కష్టాలు తప్పవని వాస్తు నిపుణులు అంటున్నారు. ఆ మొక్కలు గురించి ఇక్కడ చూద్దాం.. 1. మనం సాధారణంగా జిల్లేడు చెట్టును పూజిస్తాం కానీ వాస్తు ప్రకారం జిల్లేడు చెట్టు మన ఇంట్లో ఉండకూడదు, ఇది వాస్తు నియమాలకు విరుద్ధం. ఈ మొక్కను ఇంట్లో తప్ప ఎక్కడైనా పెంచుకోవచ్చు. అయితే వాస్తు శాస్త్రం ప్రకారం జిల్లేడు చెట్టును ఇంట్లో పెంచకూడదు. 2. మన ఇంట్లో ఉండకూడని మరో చెట్టు గోరింటాకు. దీనిని ఇంటి గోడ వెనుక లేదా పెరట్లో కానీ నాటవచ్చు. కానీ ఎట్టి పరిస్థితుల్లో ఇంట్లో ఉంచుకోకూడదు. 3. ఇంట్లో నాటకూడని మరో చెట్టు చింత చెట్టు. ఈ చెట్టు యొక్క వేర్లు కొమ్మలు కూడా విస్తారంగా పెరుగుతాయి. వీటిని ఇంటి లోపల ఉంచకూడదని వాస్తు శాస్త్రం చెబుతోంది. 4. పత్తి చెట్లను కూడా ఇంట్లో పెంచకూడదు. మీరు వాటిని పెంచాలనుకుంటే, ఇంటి వెలుపల కానీ మీ పెరట్లో కానీ పెంచాలి. లేకపోతే, వాస్తు ప్రకారం, ఇది మీ ఇంటికి నష్టాలను తెస్తుంది.

# ఆఫీసులో పై ఆఫీసర్‌తో రిలేషన్.. రొమాన్స్ మంచిదేనా?



ప్రేమ అనేది ఎప్పుడు ఎక్కడ ఎలా ఎవరితో మొదలవుతుందో చెప్పలేం. ఈ మధ్యకాలంలో చాలా మంది ప్రేమలో పడుతున్నారు. ముఖ్యంగా ఆఫీసుల్లో కూడా ప్రేమలు మొదలవుతున్నాయి. సాధారణంగా చాలా మంది ఇంట్లో కంటే ఆఫీసులోనే ఎక్కువగా గడుపుతుంటారు. దీని వలన సహ ఉద్యోగుల మధ్య మంచి సంబంధం ఉంటుంది. ఇది కాస్త చివరకు ప్రేమగా మారుతుంది. దీంతో చాలామంది సమస్యలు ఎదుర్కొంటున్నారు. అయితే ఆఫీసుల్లో సహ ఉద్యోగుల పట్ల, మన పైఆఫీసర్స్‌తో మంచి రిలేషన్ షిప్ ఉండటం మంచిదే కానీ అది ప్రేమగా మారితే ముప్పు తప్పదు అంటున్నారు నిపుణులు. అలాంటి రిలేషన్ వలన చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. ముఖ్యంగా ఆఫీసుల్లో ఒక బాస్ కి ఉద్యోగికి మధ్య ప్రేమ చిగురిస్తే, అది ఇద్దరికి తీవ్ర ఒత్తిడి, ఆందోళనను కలిగిస్తుందంట. ఎందుకంటే తాము ప్రేమించిన అమ్మాయి లేదా అబ్బాయి పట్ల వారు కాస్త సున్నితంగా వ్యవహరిస్తారు. మిగిలిన వారి పట్ల కఠినంగా ఉంటారు. ఇది ఆఫీస్ వాతావరణానికి ముప్పుగా మారుతుంది అంటున్నారు నిపుణులు. ఇలా ఆఫీసులో తమకు నచ్చిన వ్యక్తి ఉండటంతో కాస్త రొమాంటిక్‌గా కనిపించడానికి, ఆ అమ్మాయి, లేదా అబ్బాయితో ఎక్కువసేపు మాట్లాడటానికి ఇష్టపడుతారంట. అంతే కాకుండా వారికి చాలా ఫేవర్‌గా ఉండటానికి, మనకు తెలియకుండానే మనకు నచ్చిన వారితో చాలా క్లోజ్‌గా ఉండటం చేస్తారు. ఇది ఆ ఆఫీసులో వర్క్‌కు ఎఫెక్ట్ చూపిస్తుందంట.మనకు అన్న పెట్టే కంపెనీకి ఎప్పుడూ విశ్వాసంగా వ్యవహరించాలి. ప్రేమ ఉన్నా.. పనిలో ఒకరికొకరు ప్రేమను చూపించకూడదంట. ఇ ప్రేమ మరియు ఆప్యాయతలను నియంత్రించడం ద్వారా ఉద్యోగులందరినీ సమానంగా చూడవచ్చు అంటున్నారు ఎక్స్‌పర్ట్స్. అలాగే ఆఫీసులో ప్రేమ వలన అది ఇద్దరికీ వ్యక్తిగతంగాను, వృత్తిపరంగా ఎఫెక్ట్ పడుతుదంట. ఆలోచిస్తే దీని వలన చాలా ప్రమాదాలు కూడా ఉన్నాయంటున్నారు నిపుణులు.


# అంతరిస్తున్న పగడపు దీవులు



పగడాలు నిరంతరం కాల్షియం కార్బోనేట్‌ను విడుదల చేయడం కారణంగా రీఫ్ ఫ్రేమ్‌వర్క్‌కు దోహదం చేస్తాయి. అయితే కొన్ని చేపలు, సముద్రపు అర్చిన్‌లు దానిని నాశనం చేస్తాయి. మానవ కార్యలాపాలవల్ల కూడా కనుమరుగు అవుతాయి.

ప్రకృతిలో ఆసక్తి రేకెత్తించే జీవ వైవిధ్యానికి నిలయంగా ఉన్నాయి సముద్రాలు. అత్యధిక జీవజాలానికి ఇవే ప్రధాన వనరుగా ఉంటున్నాయి. రకరకాల జలచరాలు ఇందులో నివాసం ఉంటున్నాయి. పర్యావరణ వ్యవస్థను సమతుల్యం చేయడంలో ఇవి కీలకపాత్ర పోషిస్తున్నాయి. ముఖ్యంగా సముద్ర జాతులలో నాలుగింట ఒకవంతుగా ఉన్న పగడపు దీవులు లేదా దిబ్బలు సముద్ర వాతావరణానికి మూలాధారంగా ఉంటాయి. అయితే శిలాజ ఇంధనాల దహనం వంటి మానవ చర్యల కారణంగా సముద్రాలు వేడెక్కుతున్నాయి. ఫలితంగా గతంతో పోల్చితే ఇవి కనుగమరుగు అవుతున్నాయి. ఈ పరిస్థితి మరింత పెరిగితే వేడి తుఫానులు, సునామీలు, ప్రకృతి వైపరీత్యాలు వంటివి సంభవించే ప్రమాదం ఉంటుంది. ఈ నేపథ్యంలో శాస్త్రవేత్తలు సముద్ర పర్యావరణ సమతుల్యతకోసం విచ్ఛిన్నం అయిపోయిన పగడపు దీవులను పునరుద్ధరించే ప్రయత్నం మొదలు పెట్టారు. ప్రపంచంలోని అతిపెద్ద పునరుద్ధరణ ప్రాజెక్టులలో ఒకటైన ఇండోనేషియాలో గల సౌత్ సులవేసిలోని మార్స్ కోరల్ రీఫ్ రీస్టోరేషన్ సైంటిస్టులు తాజా అధ్యయనంలో భాగంగా తమ ప్రయోగాలు సక్సెస్ అవుతున్నట్లు గుర్తించారు. నాలుగేళ్లుగా పగడపు దీవుల పునరుద్ధరణకోసం మార్పిడి చేసిన తాత్కాలిక దిబ్బలు నిజమైన పగడపు దీవుల మాదిరిగా పనిచేస్తూ, సముద్రాల్లో మిగతా దిబ్బలను పునరుద్ధరించడంలో వేగంగా సహాయపడుతున్నాయని పేర్కొన్నారు. ఇవి సముద్ర జీవులకు ముఖ్యమైన నివాస స్థలాన్ని అందిస్తాయని, భారీ తరంగాలు లేదా అలలు, కోతల నుంచి రక్షిస్తాయని అంటున్నారు.

# పిల్లలకు పాలు తాగిన వెంటనే ఈ ఫుడ్స్ ఇస్తున్నారా..?



పాలల్లో భాస్వరం, విటమిన్ డి ప్రోటీన్లు, క్యాల్షియం ఎక్కువగా ఉంటాయి. ఇవి ఎముకల బలానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. రోజు ఉదయం పాలు తాగడం వల్ల ఉదయం ఒత్తిడి లేకుండా ఉంటుంది. పాలలో ఉండే అమినో యాసిడ్స్ కార్టిసాల్ హార్మోన్ స్థాయిలను తగ్గిస్తాయి. పాలను రోజు తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అందుకే చిన్న పిల్లులు, గర్భిణీలు, వృద్ధులు ఎక్కవగా పాలు తీసుకోవాలని సూచిస్తారు ఆరోగ్య నిపుణులు. అయితే.. చిన్న పిల్లలు పాలు తాగిన వెంటనే వారికి ఏవి పడితే అవి తినడానికి ఇస్తారు. అలాంటి ఆహార పదర్థాల కారణంగా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. పెరుగు: పాలు తాగిన తర్వాత పెరుగు అస్సలు తీసుకోకుడదట. పాలు తీసుకున్నాక పెరుగు, పెరుగు తీసుకున్నాక పాలు వెంటవెంటనే తీసుకోకూడదట. కనీస సమయం లేకుండా ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే అరుగుదలలో సమస్యలు వచ్చి వాంతులు అవ్వడం లాంటివి జరుగుతాయంట. కాబట్టి ఈ రెండిటికి మధ్య ఒక రెండు మూడు గంటల గ్యాప్ కచ్చితంగా ఉంటాలంటున్నారు ఆరోగ్య నిపుణులు.

**గుడ్డు:** చాలా మంది పేరెంట్స్ పిల్లలకు ఉదయం పాలు, గుడ్డు బ్రేక్ ఫాస్ట్‌లా ఒకే సమయంలో ఇచ్చేస్తుంటారు. కానీ, ఈ రెండిటి కాంబినేషన్ అస్సలు మంచిది కాదట. ఈరెండు ఫుడ్స్ తినడానికి కాస్త గ్యాప్ తీసుకోవడం చాలా అవసరం. గ్యాప్‌లో లేకుండా ఈ రెండు కలిపి తీసుకున్నట్లయితే కడుపు హెవీగా ఉన్నట్లు అనిపించడంతో పాటు.. అరుగుదల సమస్య కూడా వస్తుంది అంటున్నారు నిపుణులు.

**చేపలు, మీట్:** మీట్, చేపల్లో ప్రోటీన్స్ ఎక్కువగా ఉంటాయి. అలాగే పాలల్లో కూడా ప్రోటీన్స్ అధికంగా ఉంటాయి. ఈ రెండు ఫుడ్స్ ఒకేసారి తీసుకున్నట్లయితే చాలా ప్రాబ్లెం అవుతుందట. అంతే కాకుండా శరీరంలో కెమికల్ రియాక్షన్స్ జరిగే ప్రమాదం అధికంగా ఉంటుందట. స్పైసీ ఫుడ్..: స్పైస్, మసాలా ఎక్కువగా ఉండే ఆహారాలు కూడా పాలతో కలిపి తీసుకోకూడదట.

దీని కారణంగా కడుపులో యాసిడ్ రియాక్షన్స్ జరుగుతాయి. కాబట్టి.. పాలు తీసుకున్నాక గ్యాప్ ఇచ్చి తర్వాత వాటిని తినొచ్చు. సిట్రస్ ఫుడ్స్..: విటమిన్ సీ ఎక్కువగా ఉండే లెమన్, ఆరెంజ్ లాంటి ఫ్రూట్స్ కూడా పాలతో తీసుకోకూడదు. ఈ పండ్లలో పెరుగులో ఉండే లక్షణాలు ఉంటాయి. ఇవి కూడా కడుపులో రకరకాల సమస్యలకు దారి తీసే అవకాశం ఉంది.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



# ప్రతిష్ఠా మహోత్సవానికి అంకురార్పణ





**వాస్తవ నేస్తం,కోదాడ:** పట్టణంలోని ప్రధాన రహదారిపై గల శ్రీ కోదండ రామాలయం పునర్నిర్మాణము గావించుకుని సకల దేవత విగ్రహాల ప్రతిష్టకు ముస్తాబయింది ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు ప్రతిష్ఠా కార్యక్రమాలు నిర్వహించబడును ఈ నేపథ్యంలో మొదటి రోజైన శనివారం ఉదయం స్వామివారి అనుజ్ఞ స్వీకరించి బాలలయం నుండి నాభి శిల బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించి రామ్మూర్తి నగర్ లో గల యాగశాల వరకు శోభాయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా యాగశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో పండితులచే సుసంభాషణలు నిర్వహించ బడ్డాయి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ఠా కార్యక్రమాలకు అంకురార్పణ చేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ధర్మకర్తలు నాకు బండి రంగా రంగనాథ్, ప్రతిష్ట నిర్వహణ కమిటీ సభ్యులు వెంకటనారాయణ, మరి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య, వెంపటి మధు, దంతాల నాగయ్య, దమయంతి, తదితరులు పాల్గొన్నారు.

# కవిత అరెస్ట్ లాభమా.. నష్టమా...



**హైదరాబాద్ :** మొత్తానికి ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ కీలక అడుగు వేసింది. ఈ స్కామ్ లో కీలక నిందితురాలని భావిస్తూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అరెస్టు చేసింది. రాత్రి 8 గంటల 45 నిమిషాలకు ఫ్లైట్ బుక్ చేసి..కవితను అందులో ఢిల్లీకి తరలించి, తమ కస్టడిలోకి తీసుకోనున్నారు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగాఒక్కసారిగా సంచలనం నమోదయింది. పార్లమెంట్ ఎన్నికల ముందు ఒక మాజీ ముఖ్యమంత్రి కూతురిని ఈడీ అరెస్టు చేయడం కలకలం రేపింది. వాస్తవానికి కవిత అరెస్టు ఎప్పుడో జరగాల్సి ఉండగా.. ఇన్నాళ్లపాటుకేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ కాలయాపన చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. ఒకానొక దశలో బిజెపికి కెసిఆర్ మోకరిల్లారని.. అందువల్లే కవితను అరెస్టు చేయకుండా ఈడి నిశ్శబ్దంగా ఉంటుందని కాంగ్రెస్ అప్పట్లోఆరోపించింది.. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికల ముందు ఆమె అరెస్టు ఉంటుందని వార్తలు వినిపించాయి. అయితే అప్పుడు కూడా ఈడి సైలెంట్ గానే ఉంది. కానీ అనూహ్యంగా పార్లమెంట్ ఎన్నికల ముందు కవితను అరెస్టుచేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. కవితను అరెస్టు చేస్తే రాజకీయంగా బిజెపికి లాభం ఉంటుందా? నష్టం ఉంటుందా? అనే చర్చలు తెరపై వస్తున్నాయి.. వాస్తవానికి కవితను ముందే అరెస్టు చేసి ఉంటే అసెంబ్లీఎన్నికల ముందు భారతీయ జనతా పార్టీకి ఎంతో కొంత మైలేజ్ వచ్చి ఉండేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ అరెస్టు ద్వారా భారత రాష్ట్ర సమితికి మధ్య ఎటువంటి లోపాయికారీ ఒప్పందం లేదనిచెప్పినట్టయ్యేదని వివరిస్తున్నారు. కానీ అలాంటి చర్యలకు పాల్పడకపోవడంతో భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో చావు దెబ్బ తినాల్సి వచ్చిందని వారు గుర్తు చేస్తున్నారు.. పైగా అప్పట్లో కాంగ్రెస్ పార్టీ బిజెపికి,భారత రాష్ట్ర సమితికి మధ్య ఒక అంగీకారం ఉందని, అందువల్లే కవితను అరెస్టు చేయడం లేదని ఆరోపించింది. ఇది అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభావం చూపించింది. ఆరు గ్యారెంటీలకు తోడు ప్రజలు ఆ మాటలను నమ్మడంతోకాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ ఆరోపించినట్టుగానే బిజెపి, భారత రాష్ట్ర సమితి అడుగులు ఉండటంతో ప్రజలకు సమాధానం చెప్పుకోలేని పరిస్థితి కమలనాథులకు ఏర్పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో చావుదెబ్బ తినడం, భారత రాష్ట్ర సమితి కూడా ఓడిపోవడం.. వాటి పరిణామాలతో ఒక్కసారిగా బీజేపీ పెద్దల్లో అంతర్మథనం ఏర్పడింది. ఎలాగైనా తెలంగాణలో చక్రం తిప్పాలని, దానికి బలమైన పునాదులు వేసుకోవాలనిభావించారు. వారి ఆలోచనలకు తగ్గట్టుగానే ఈ డీ కవితను అరెస్టు చేసింది.కవిత అరెస్టయిన నేపథ్యంలో.. బిజెపి తదుపరి అడుగులు ఎలా ఉంటాయనేది ఆసక్తికరంగా మారింది. కవిత అరెస్టు ద్వారా భారత రాష్ట్ర సమితి స్థానాన్ని ఆక్రమించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు భావిస్తున్నారు. 17 పార్లమెంటు స్థానాలు ఉన్న తెలంగాణలో పది నుంచి 12 స్థానాలు గెలుచుకోవాలని.. ఎందుకంటే గత ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి 9స్థానాల్లో విజయం సాధించింది. అయితే దాని స్థానంలో పాగా వేయడం ద్వారా బలాన్ని పెంచుకోవాలని భారతీయ జనతా పార్టీ భావిస్తోంది.. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీకి తెలంగాణలో నలుగురు ఎంపీలు ఉన్నారు..గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో.. ఆ ఊపును పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిబింబించకుండా చేయాలనేది బిజెపి పెద్దల ప్లాన్. ఇందులో భాగంగానే ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణలో పర్యటించారు. అవినీతి చేసిన వారికి ప్రజా జీవితంలో తావు లేదని సంకేతాలు ఇచ్చారు. ప్రధాని వచ్చిన కొద్ది రోజులకే కవిత అరెస్టు చోటు చేసుకోవడం విశేషం. అయితే కవిత అరెస్టు రాజకీయంగాభారతీయ జనతా పార్టీకి ఎంతవరకు లాభిస్తుందో.. అంతవరకు నష్టం చేకూర్చుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కవిత అరెస్టును సింపతిగా భారత రాష్ట్ర సమితి వాడుకుంటుందని.. అప్పుడు అది ఆ పార్టీకిలాభం చేకూర్చుతుందని వారు అంటున్నారు. మరి దీనిని భారతీయ జనతా పార్టీ నాయకులు ఎలా అడ్డుకుంటారో వేచి చూడాల్సి ఉంది

## వాజేడు లో మద్యం సిండికెట్ కిక్కు

**దారి పొడగునా బెల్ట్ షాపుల దర్శనం**

**చోద్యం చూస్తున్న అబ్కారీ శాఖ అధికారులు**

**ములుగు :** ములుగు జిల్లా వాజేడు మండలంలో మద్యం షాపుల నిర్వాహకులకి అబ్కారీ శాఖ అధికారుల అండదండలు పుష్కళంగా ఉండటంతో మద్యం వ్యాపారుల ఇష్టానుసారం వ్యవహారిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.మండలంలో ఎప్పుడు లేనంతగా మద్యం షాపు నిర్వాహకుల ఆగడాలు మితిమీరి పోయాయని అధికారులు సైతం ముక్కున వేలు వేసుకుంటున్నారు.వాజేడు నుండి మద్యం ఒక్కో క్వాటర్, బీర్ల బాటిల్ పై 20 నుండి 30 రూపాయలు అధికంగా వసూల్ చేస్తూ ఛత్తీస్ ఘర్ రాష్ట్రానికి మద్యం తరలి వెళ్తున్న దాఖలాలు ఉన్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు నిమ్మకి నీరెత్తినట్లు చోద్యం చూస్తున్నారు.మద్యం షాపుల యజమానులు సిండికెట్ అవ్వడం వలన మద్యం షాపులని వారు నిర్ణయించిన సమయంలో తెరిచి వారికి ఇష్టమైన సమయంలో మూయడం మద్యం మొత్తం మండలంలోని బెల్ట్ షాపులకి తరలించడం వలన పేద, మధ్య తరగతి కుటుంబాలకి చెందిన మద్యం ప్రియులు ఒక్కో మద్యం బాటిల్ పై 30 నుండి 50 రూపాయలు అధికంగా చెల్లించి తాము కష్టపడి సంపాధించినదంత బెల్ట్ షాపులకే దారపోయాల్సి వస్తుందని ఈ కారణంగా వారి కుటుంబాల్లో గోడవలకి సైతం దారి తీస్తున్నాయి.


## ఆ నగదు..బీఆర్ఎస్ అవినీతికి నిదర్శనం

**ఎమ్మెల్యే అది శ్రీనివాస్**

**వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లా. పార్లమెంట్ ఎన్నికల నగరా మోగక ముందే బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ కు చెందిన హోటల్ లో ఆరు కోట్ల రూపాయలు అర్ధరాత్రి దొరకడం, ఆ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన అవినీతికి నిదర్శనమని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. తన నివాసంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులైన వినోద్ కుమార్ కెసిఆర్ కు అత్యంత సన్నిహితుడని, వినోద్ కుమార్ కు సంబంధించిన హోటల్లో దొరికిన నగదు పై కేసీఆర్ సమాధానం ఇవ్వాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# తొలితరం దళిత కవి కుసుమ ధర్మన్న







రాజమహేంద్రవరంలోని లక్ష్మీవారపు పేటలో,కుసుమ నాగమ్మ, వీరస్వామి,దంపతులకు 17 మార్చ్ 1900 నాడు జన్మించాడు. వైద్య విద్వాన్, సంస్కృతం,ఆంధ్రం, ఆంగ్లం, హిందీ,ఉర్దూలలో, పాండిత్యం కలిగిన వ్యక్తి, నిన్మ జాతి, ముక్తి తరంగిణి, నల్ల దొరతనం, హరిజన శతకం, మాకొద్దీ నల్ల దొరతనం, వంటి రచనలు చేశారు. చదువుకున్న రోజుల్లోనే సంఘసంస్కరణ అభిలాష కలిగి కందుకూరి వీరేశలింగం, చేత ప్రభావితం అయ్యారు. భారతరత్న డా, బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి పొంది, అంటరానితనాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో తపించిన తొలి తరం దళిత కవి కుసుమ ధర్మన్న. తెలుగు వారి తొలి సాహిత్య రాజధాని రాజమహేంద్రవరం, కార్యక్షేత్రంగా జాతీయోద్యమ కాలంలో దళితుల కోసం పొలికేక వేసిన వాడు కుసుమ ధర్మన్న కవి. 1900లో పుట్టి 17 ఏప్రిల్ 1945లో నడి వయసులో నే కన్ను మూసిన ధర్మన్న, జీవించిన జీవితం అటు దేశానికీ, ఇటు దళిత జాతికి అంకితం చేసిన త్యాగశీలి. సాంఘిక, సాంస్కృతిక, సాహితి రంగాలలో కుసుమ ధర్మన్న వేసిన ముద్ర అనితర సాధ్యమైంది. బహుముఖినమైన ధర్మన్న ప్రతిభ ప్రధానంగా ఐదు మార్గాల్లో విస్తరించింది. వైద్యరంగం, సాహిత్య సృజన,కళా రంగం, పత్రిక నిర్వహణ, వాక్చృత్వం. ఈ పంచ గుణాలతో ధర్మన్న ఆనాటి ఆంధ్ర సమాజాన్ని ముఖ్యంగా దళిత జాతిని ఉత్తేజపరిచాడు. వైద్య విద్వాన్ పరీక్ష ఉత్తీర్ణుడు అయినా ధర్మన్న తను నేర్చి వైద్యాన్ని పేద సమాజం కన్నెత్తి చూడ నిరాకరించిన గ్రామీణులకు పేద దళితులకు అందించిన ప్రజా వైద్యుడు. ఆధునిక ప్రజా వాగ్గేయకారుడు, ధర్మన్న తొలి రోజుల్లో గాంధీ సిద్ధాంతాల వైపు చూసిన దళిత విముక్తికి అంబేద్కర్, శరణ్యమని నమ్మి అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రచారం చేశాడు. జయభేరి పత్రికను స్థాపించిన తొలి దళిత పత్రిక సంపాదకుడు కుసుమ ధర్మన్న. 1925 నుండి ఆంధ్ర దేశంలో అనేక ప్రాంతాల్లో జరిగిన అఖిలాంధ్ర మహాసభల్లో ధర్మన్న ఆలోచనత్మకమైన ఉద్వేగమైన ప్రసంగాలు ఎన్నో చేశాడు. ధర్మన్న రచనలు 1, నిన్మ జాతి విముక్తి తరంగణి, (1921) 2) నిన్మ జాతుల ఉత్పత్తి, మద్యపాన నిషేధం, అంటరాని వాళ్ళ( కథలు) హరిజన శతకం వంటి రచనలు చేశాడు. ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో కవిగా, రచయితగా కుసుమ ధర్మన్న స్థానం అద్వితీయమైనది. దళిత పోరాట చరిత్రలోను ఆయనకు ఆయనే సాటి అందుకే వారి ఆశయాలను ఆలోచనలను, ఉద్యమ స్ఫూర్తిని, సామాజిక సేవను, సమత వాదాన్ని, నేటి తరానికి తెలియజేయాలని ఉద్దేశంతో నేటికీ తను చేసినటు వంటి రచనలు, సేవలు, చిరస్థాయిగా నిలిచే ఉన్నాయి.

దేవులపల్లి రమేశ్,

**- ఉస్మానియా యూనివర్సిటీ, 9963701294**

# ఎమ్మెల్సీ స్థానంలో గెలిచేదెలా




**మహబూబ్‌నగర్ :** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల హడావుడి ఎక్కువగా ఉంది. అయితే బీఆర్ఎస్ కు పులి మీద పుట్రలా ఎమ్మెల్సీ ఎన్నిక కూడా కొత్త టెన్షన్ పుట్టిస్తోంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల పోరురసవత్తరం గా మారుతోంది. ప్రధానంగా కాంగ్రెస్, బీఆరెస్ మధ్య పోరు కేంద్రీకృ తమై ఉన్నది. అసెంబ్లీ ఎన్నికల్లో పరువు పోగొట్టు కున్న గులాబీ పార్టీ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి, పోయిన పరువు నిలబెట్టుకునేందుకు విశ్వప్రయత్నం చేస్తోంది. మరో వైపు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటి అదే ఊపులో ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించాలనే పట్టుద లతో ఉంది. కాంగ్రెస్ పార్టీ తరఫున ఫార్మా కంపెనీ అధినేత ల్లో ఒకరైన మన్నేజీవన్ రెడ్డి, బీఆరెస్ నుంచి పాలమూరు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి బరిలో ఉన్నారు. ఇరు పార్టీల అభ్యర్థులు ఒకే సామాజిక వర్గం కావడం, ఇద్దరు నేతలకు ఆర్థిక బలం ఉండటంతో నువ్వా నేనా అనేస్థాయిలో ప్రచారంలో దూసుకెళుతున్నారు. గతంలో ఈ ఎమ్మెల్సీ స్థానంలో కసిరెడ్డి నారాయణ రెడ్డి బీఆరెస్ తరఫున గెలుపొందారు. ప్రస్తుతం ఆయన కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతోఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం అదే స్థానానికి ఎన్నిక జరుగుతోంది. అప్పుడు ఎమ్మెల్సీగా కసిరెడ్డి నారాయణ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పటి పరిస్థితులు ఇప్పుడు కనిపించడం లేదు. ఇటీవలజరిగిన అసెంబ్లీ ఎన్నికల తరు వాత బీఆరెస్ పరిస్థితి అధ్వానంగా మారిందనే అభిప్రాయాలు ఉన్నాయి. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆరెస్‌కు ఓటేసిన సభ్యులు ప్రస్తుతం కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.క్రాస్ ఓటింగ్ జరిగితే కాంగ్రెస్ అభ్యర్థి మన్నే జీవన్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం పొందే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. మన్నె జీవన్ రెడ్డి .. సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాసరెడ్డికి అత్యంతసమీప బంధువు. ఒకవేళ క్రాస్ ఓటింగ్ జరగకుండా బీఆరెస్ అధిష్ఠానం కట్టడి చేస్తే ఆ పార్టీ అభ్యర్థి గెలిచే ఆస్కారం ఉంటుందని అంటున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితి బట్టి చూస్తే నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందినఎమ్మెల్యేలు ఉండటంతో బీఆరెస్ అధిష్ఠానం మాటవినే పరిస్థితిలో సభ్యులు ఉంటారా? అనే సందేహాన్ని గులాబీ శ్రేణులే వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితిలో కాంగ్రెస్‌కు సంఖ్యాబలం తక్కువగా ఉంది. ఎన్నికలసమయం వరకు వీలైంత మంది సభ్యులను కాంగ్రెస్ వైపు తిప్పుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ ఎన్నికల్లో విజయాన్ని సవాలుగా స్వీకరించారు. ఇప్పటికీ ఆపరేషన్ ఆకర్ష్ ప్రారంభమైంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీకి సంబంధించి 1439 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 832 మంది సభ్యులు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు,ఎంపీపీలు, జడ్పీ చైర్మన్‌లు ఉండగా.. 449 మంది మున్సిపల్ కౌన్సిలర్లు, 14 మంది ఎమ్మెల్యేలు, ఇతర సభ్యులు ఉన్నారు. వీరంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకుంటారు. గత ఎమ్మెల్సీఎన్నికలను పరిశీలిస్తే 900 మంది బీఆరెస్‌కు చెందిన సభ్యులు ఉండగా కాంగ్రెస్‌కు అప్పట్లో 218 మంది మాత్రమే ఉన్నారు. బీజేపీకి 35 మంది ఉండగా ఇతర పార్టీ లకు చెందిన వారు ఉన్నారు. ఆ రీత్యా ఈసారిబీఆరెస్ అభ్యర్థికే విజయావకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం బీఆరెస్‌కు రాజకీ యంగా ఎదురు గాలి వీచడంతో పాటు.. కాంగ్రెస్ అనుకూల పవనాలు వీస్తున్నాయి. సంఖ్యా బలం గులాబీ పార్టీకి ఉన్నా సభ్యులను నడిపించేనాయకులు లేకుండా పోయారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో 14 స్థానాల్లో రెండు స్థానాలకే ఆ పార్టీ పరిమితం అయ్యింది. దీంతో జిల్లాలో ఎమ్మెల్యేల సంఖ్య కాంగ్రెస్‌కు కావడంతో స్థానిక సంస్థల సభ్యులు అధిక శాతంఎమ్మెల్యేల మాట వింటారని భావిస్తున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేల మాటపైనే సభ్యులు ఉండే అవకాశం అధికంగా ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటికే చాలా మంది స్థానిక సంస్థల సభ్యులు కాంగ్రెస్ వైపు తరలివస్తున్నారు. ఇదివరకే మహబూబ్ నగర్‌లో మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికే మద్దతుగా నిలిచారు. బీఆరెస్ నుంచి కాంగ్రెస్‌లో చేరి ఏకంగా బీఆరెస్‌కు చెందిన చైర్మన్‌ను గద్దె దించారు. ఈ నియోజకవర్గంలోబీఆరెస్ ఎంపీటీసీలు, ఎంపీపీలు ఇప్పటికీ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌కు మద్దతు తెలిపారు. ఇక్కడ బీఆరెస్ అభ్యర్థికి భంగపాటు తప్పడం లేదు. దేవరకద్ర నియోజకవర్గంలో కూడా బీఆరెస్ ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం. ఇప్పటికే చాలా మంది బీఆరెస్ ఎంపీటీసీలు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారు. మక్తల్నియోజకవర్గం కూడా ఇదే పరిస్థితి ఉంది. ఇక్కడి కాంగ్రెస్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వెంటే బీఆరెస్‌కు చెందిన సభ్యులు ఉన్నారు. నారాయణ పేట కాంగ్రెస్ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో బీఆరెస్‌కు చెందిన ఎంపీటీసీలు కాంగ్రెస్‌లో చేరుతున్నారు. కొడంగల్ నియోజకవర్గంలో ఇతర పార్టీల సభ్యులు కాంగ్రెస్ పార్టీ కే జై కొడుతున్నారు. ముఖ్యంగా ఈ నియోజకవర్గం సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తుండటంతో ఇక్కడ బీఆరెస్తుడిచిపెట్టుకు పోయింది. ఉమ్మడి జిల్లాలో 14 నియోజకవర్గాల్లో రెండు స్థానాల్లో బీఆరెస్ ఎమ్మెల్యేలు ఉండగా మిగతా 12 స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నే జీవన్ రెడ్డిగెలుపు సునాయాసంగా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికే నేతలు పార్టీని విడిచిపెట్టిపోయినా కార్యకర్తలు ఉంటారని బీఆర్ఎస్ నేతలు ధీమాగా ఉన్నారు. అయితే ద్వితీయ శ్రేణి నేతలుకూడా పార్టీ వీడుతూండటం.. ఆ పార్టీకి సమస్యగా మారుతోంది. ఉనికి సమస్యగా మారినా ఆశ్చర్యం లేదన్న వాదన వినిపిస్తోంది. ఆందుకే ఆర్థికంగా గట్టి ప్రయత్నం చేసే అభ్యర్థికి బీఫాం ఇచ్చారు. అధికారం లేకపోవడంవల్ల ఆర్థికి బలంతో నెట్టుకు రావడం కష్టమన్న అంచనాలు కూడా ఉన్నాయి.

# ‘ఉస్తాద్ భగత్ సింగ్’ నుంచి బిగ్ అప్‌డేట్

టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రాలలో ఒకటి ‘ఉస్తాద్ భగత్ సింగ్’ ఈ సినిమాకు గబ్బర్ సింగ్ ఫేమ్ హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ మూవీ 2022లోనే మొదలైన విషయం తెలిసిందే. ఇప్పటికే కొన్ని షెడ్యూల్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయం కావడంతో వాయిదా పడింది. ఇక ఈ మూవీ నుంచి అప్‌డేట్ లేక చాలారోజుల అవుతున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ చెబుతూ అప్‌డేట్ ఇచ్చింది మైత్రీ మూవీ మేకర్స్. ఈ మూవీ నుంచి సాలిడ్ అప్డేట్ రాబోతుందని తెలిపింది. ‘ఉస్తాద్ భగత్ సింగ్’ నుంచి మీరు ఊహించని అప్‌డేట్ రానుంది. సిద్ధంగా ఉండండి’ అని మైత్రీ మూవీ మేకర్స్ రాసుకొచ్చింది. అయితే ఈ అప్‌డేట్ ఎప్పుడు విడుదల చేస్తారు అనేది మాత్రం వెల్లడించలేదు. ఇక చాలా రోజుల తర్వాత మూవీ నుంచి అప్‌డేట్ రానుండటంతో ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు.





## ప్రభాస్ ‘కల్కి’ సినిమాకు ఎన్నికల గండం?

ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ డైరెక్షన్‌లో ‘కల్కి 2898 ఎ.డి’ చిత్రం భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతుంది. ఇప్పటికే ఈ సినిమా విడుదల తేదీని కూడా ఆ చిత్ర నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ ఈ కల్కి సినిమా వారు ప్రకటించిన సమయానికి విడుదల కాకపోవచ్చని బలంగా వార్తలు వినిపిస్తున్నాయి. దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. తాజాగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కూడా వచ్చేసింది. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్‌కు మే 13వ తేదీన ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనున్నాయి. మే 7న కూడా 12 రాష్ట్రాల్లో ఎన్నికల పోలింగ్ జరగనుంది. పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కానున్న కల్కి చిత్రానికి ఎన్నికలు అడ్డుపడే అవకాశం ఉంది. దీంతో మే 9న విడుదల కానున్న కల్కి సినిమా దాదాపు వాయిదా పడటం ఖాయంగా కనిపిస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రభాస్ మార్కెట్ ఎక్కువ.. అలాంటిది ఎన్నికలకు కేవలం నాలుగు రోజుల ముందు కల్కి సినిమాను విడుదల చేస్తే పలు ఇబ్బందులు ఎదురు కావచ్చు. అంతే కాకుండా రెండు రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ ఉండటం వల్ల రాత్రి సమయాల్లో గుంపులుగా తిరిగేందుకు ఆవకాశం ఉండదు. దీంతో సినిమాకు వెళ్లే వారికి అనేక అడ్డంకులు ఎదురుకావచ్చు. దేశవ్యాప్తంగా జరగనున్న ఎన్నికలు కాబట్టి ప్రతి రాష్ట్రంలో కల్కి చిత్రానికి కలెక్షన్స్ విషయంలో పలు ఇబ్బందులు రావచ్చని ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతుంది. కల్కి కలెక్షన్స్‌పై కూడా భారీగా ఎన్నికల ప్రభావం చూపవచ్చని అంచనా వేస్తున్నారు. ఏదేమైనా మే 9న కల్కి చిత్రం విడుదల కావడం దాదాపు కష్టమేనని సమాచారం.

# ‘నేను అందంగా లేనని తెలుసు’


### సమంత షాకింగ్ కామెంట్స్!


టాలీవుడ్ హీరోయిన్ సమంత గురించి పరిచయం అక్కర్లేదు. ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. గతేడాది యశోద మూవీతో మెప్పించిన సామ్ మయోసైటిస్ వ్యాధి బారిన పడి ఆ తర్వాత కోలుకుంది. ఇప్పుడిప్పుడే తన మళ్లీ రీస్టార్ట్ అవుతోంది. టాలీవుడ్ హీరో నాగచైతన్యను పెళ్లాడిన ముద్దుగుమ్మ ఆ తర్వాత విడాకులు తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన సమంత ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఇండియా టుడే కాన్‌క్లేవ్ -2024లో పాల్గొన్న సామ్ తాను అందంగా.. ఇతర అమ్మాయిల్లాగా కూడా కనిపించడం కూడా లేదని వెల్లడించింది. అంతే కాకుండా పుష్ప చిత్రంలో ఐటమ్ సాంగ్ చేయడంపై సమంత మాట్లాడింది. సమంత మాట్లాడుతూ... ‘రాజీ (ఫ్యామిలీ మ్యాన్-2) చేయడం లాంటిదే ఇలాంటి నిర్ణయం. మీ చుట్టూ మంచి వ్యక్తులు లేకపోతే.. మన అభిప్రాయాలను గౌరవించుకోవడం మంచి విషయంగా భావిస్తున్నా. మరో వైపు నేను తప్పులు చేయాలి.. వాటి నుంచి నేర్చుకోవాలి. అలాగే నా గట్స్‌ను పెంచుకోవాలి. పుష్ప చిత్రంలో ఊ అంటావా.. అనే సాంగ్ చేయాలనే నిర్ణయం నాదే. నేను ఒక నటిగా ఆ కోణాన్ని అన్వేషించాల్సి సమయం వచ్చిందని’ తెలిపింది. ఆ తర్వాత తన వ్యక్తిగత జీవితంపై మాట్లాడుతూ.. ‘నా జీవితంలో ఎప్పుడూ చాలా అసౌకర్యంగా ఉంటా. ఆ విషయంలో నాపై నాకు పూర్తి నమ్మకంగా లేను. నేను అందంగా లేను ?అనే భావన ఉంది. అంతే కాదు ఇతర అమ్మాయిల్లాగా కూడా కనిపించను” అని చెప్పుకొచ్చింది. ఆ తర్వాత సెక్సీ అనే పదం తనకు సెట్ కాదని తెలిపింది. కాగా.. సమంత చివరిసారిగా ఖుషి చిత్రంలో కనిపించింది. ప్రస్తుతం బాలీవుడ్ స్టార్ వరుణ్ ధావన్‌తో కలిసి స్పై సిరీస్ సిటాడెల్ ఇండియన్ వర్షన్‌లో కనిపించనుంది.



# గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మళ్ళీ వాయిదా

టాలీవుడ్ మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే గామి సినిమాతో హిట్ కొట్టిన ఈ కుర్ర హీరో తాజాగా మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. విశ్వక్‌సేన్ ప్రధానపాత్రలో వస్తున్న తాజా చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి . ఈ మూవీకి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తుండగా.. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకుల వద్ద నుంచి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేసింది. ఈ చిత్రం చాలాసార్లు వాయిదా పడుతూ వస్తున్న విషయం తెలిసిందే. మొదట ఈ మూవీని గతేడాది డిసెంబర్ 8న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేశారు. అయితే అనుకోని కారణాల వల్ల వాయిదా పడింది. అనంతరం మార్చి 8న ఈ సినిమాను రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. అయితే మార్చి నెలలో ఈ సినిమా విడుదలవ్వలేదు కానీ ‘గామి’(%+ఘుఎఱ%) మాత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక తాజాగా ఈ సినిమా విడుదల తేదీని మరోసారి చిత్రయూనిట్ ప్రకటించింది. తెలంగాణ లోక్‌సభ ఎన్నికల అనంతరం మే 17న ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు తాజాగా అనౌన్స్ చేసింది. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విశ్వక్‌సేన్ మరోవైపు %ఞూ%10లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. దీంతోపాటు అడ్వెంచరస్ ఫాంటసీ ఫిల్మ్ గామి (%+ఘుఎఱ%) కూడా పూర్తి చేశాడు.





## షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ‘ఫ్యామిలీ స్టార్’

రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘ఫ్యామిలీ స్టార్’ గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు టీజర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ షూటింగ్ పూర్తయినట్లు విజయ్ దేవరకొండ తాజాగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. దీనితో పాటు ఒక షార్ట్ వీడియో కూడా పంచుకున్నాడు. ఇక ఈ సినిమాలో కుటుంబ బాగోగులు చూసుకునే ఫ్యామిలీ మ్యాన్‌గా, బయట రౌడీల బెండు తీసే పవర్‌ఫుల్ మ్యాన్‌గా విజయ్ దేవకొండ ఇందులో కనిపించనున్నారు. కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనున్న ఈ చిత్రానికి గోపీ సుందర్ సంగీతం అందిస్తున్నాడు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com